# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 113, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -13 - జూలై - 2025




### ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ... ఆ పటంతో కౌంటర్ ఇచ్చిన తెలంగాణ బీజేపీ

- రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ భారత్ చిత్రపటాన్ని బహూకరించిన మాధవ్
- చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడమంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లేనన్న తెలంగాణ

# పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?

## రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోంది

- 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్
- చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని వ్యాఖ్య
- సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు




గుంటూరు: ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వ యంత్రాంగంతో అణిచివేస్తున్న చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో శనివారం ఆయన సుదీర్ఘమైన ఓ పోస్ట్ ఉంచారు. మిగతా.. 2లో

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన



ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
కేంద్రమంత్రులతో భేటీలు
రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ
ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక


అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ మిగతా.. 2లో

### అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు



- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ

### అహ్మదాబాద్ విమాన ప్రమాద నివేదికపై స్పందించిన రామ్మోహన్ నాయుడు



విమాన ప్రమాదంపై నివేదిక సమర్పించిన ఏఏఐబీ
తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలన్న రామ్మోహన్ నాయుడు
అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని సూచన


### నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక: కేఏ పాల్

తన కుమారుడు అమెరికాలో పుట్టి పెరిగాడన్న పాల్



మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని వ్యాఖ్య
నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని విన్నపం

### భూమికి తిరిగి వచ్చాక వారం రోజులు క్వారంటైన్‌కు శుభాంశు శుక్లా



ఈ నెల 14న భూమికి తిరిగి రానున్న శుక్లా సహా వ్యోమగాములు
కాలిఫోర్నియాలో ల్యాండ్ కాగానే క్వారంటైన్‌కు తరలింపు
వారం రోజుల పాటు వారి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించనున్న ఇస్రో వైద్యులు

## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ
సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి
రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

### కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?




- కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు..
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు
- "గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు
- బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు


## కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు..

కుర్చీ కోసం మేం ఆరాటపడుతుంటే మీరేమో కుర్చీ దొరికినా కూర్చోవట్లేదు
బెంగళూరు అడ్వొకేట్ల సమావేశంలో డీకే వ్యాఖ్యలు
సీఎం కుర్చీ వివాదం నేపథ్యంలో వైరల్ గా మారిన కామెంట్స్



కర్ణాటక : 'మేం (రాజకీయ నాయకులు) కుర్చీ కోసం ఆరాటపడుతుంటే మీరు (అడ్వొకేట్లు) మాత్రం కుర్చీ ఖాళీగా ఉన్నా కూర్చోవడంలేదు' అంటూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కర్ణాటక ముఖ్యమంత్రి పీఠం కోసం కొంతకాలంగా వివాదం రేగుతున్న విషయం తెలిసిందే. మిగతా.. 2లో

### సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మంది మావోయిస్టులు..



- 11 మంది సీనియర్ మావోయిస్టు కార్యకర్తలు లొంగిపోయారు
- "ఈ లొంగుబాటు తరంగం మావోయిస్టు ఉద్యమం యొక్క సైద్ధాంతిక పట్టు

## గోదావరి ఉగ్రరూపం..



విలీన మండలాల్లో వరద భయం
రాజమండ్రి వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుతోంది
ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి ప్రస్తుతం 6 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం

పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో ఉండడంతో గత కొన్నేళ్లుగా గోదావరి వరదలకు విలీన మండలాలు అతలాకుతలం

### పాకిస్తాన్‌లో రాజకీయ సంక్షోభం..

ఆసిమ్ మునీర్ చేతిలో అధికారం, షెహబాజ్ షరీఫ్ పతనమా?



పాకిస్తాన్‌లో రాజకీయ అస్థిరత రోజురోజుకూ తీవ్రమవుతోంది

పాకిస్తాన్: పాకిస్తాన్‌లో రాజకీయ అస్థిరత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ మిగతా.. 2లో

### బాలికపై హత్యాచారం.. ఇరాన్‌లో బహిరంగ మరణశిక్ష అమలు



ఇరాన్‌కు చెందిన బాలికపై ఘాతుకం
నిందితుడికి మరణశిక్ష విధించాలని డిమాండ్లు

### భారత్ లో 'ఎక్స్' వినియోగదారులకు గుడ్ న్యూస్

సబ్ స్క్రిప్షన్ ధరలతో ఇబ్బంది పడుతున్న ఎక్స్ వినియోగదారులు



కీలక నిర్ణయం తీసుకున్న ఎలాన్ మస్క్
సబ్ స్క్రిప్షన్ ధరలను తగ్గిస్తూ నిర్ణయం

శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM


## ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ... ఆ పటంతో కౌంటర్ ఇచ్చిన తెలంగాణ బీజేపీ




హైదరాబాద్: ఇటీవల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఇచ్చిన అఖండ్ భారత్ చిత్రపటంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఈరోజు కౌంటర్ ట్వీట్ చేసింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ్ భారత్ చిత్రపటాన్ని మాధవ్ బహూకరించారు. ఈ చర్యతో 'ఎక్స్' వేదికగా జరుగుతున్న విమర్శలకు తెలంగాణ బీజేపీ గట్టిగా బదులిచ్చింది. అఖండ భారతావని యొక్క అమోఘమైన చరిత్రను తెలియజేసే చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడం అనేది కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంటుందని తెలంగాణ బీజేపీ తన ట్వీట్‌లో పేర్కొంది. మాధవ్ ఈరోజు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా రామచంద్రరావును కలిసి అభినందనలు తెలియజేశారని, భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఒక చిత్రపటాన్ని అందజేసి తమ ఆప్యాయతను, సోదర భావాన్ని, తెలంగాణ పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని ఆ పార్టీ తెలిపింది.

మాధవ్ ట్వీట్.. తెలంగాణ బీజేపీ రీట్వీట్

"తెలుగు ఐక్యతపై రాజకీయ గీతలు గీసేవారు చరిత్ర ముందు లొంగిపోక తప్పదు" అంటూ మాధవ్ తన ట్వీట్‌ను ప్రారంభించారు. ఓట్ల కోసం ఫోటోల్లో గీతలు గీసి, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య బంధాన్ని చీల్చే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. "నేను ఒక జాతీయవాదిని. ఒక గర్వించదగిన తెలుగువాడిని. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో, శాసనాల్లో చురుకుగా పనిచేశాను. తెలంగాణ పట్ల, ఆ గొప్ప సంస్కృతి పట్ల నాకు ఉన్న ప్రేమ, గౌరవం రాజకీయ విమర్శలకు అతీతం. రజాకార్లను పొగిడే, నిజాం వారసుల ముందు తల వంచిన వారికి, తెలంగాణ ప్రజల హృదయాలలో ప్రతిఫలించే సంస్కృతి, జాతీయత, సమానత్వం అనే విలువలు ఎప్పటికీ అర్థం కావు. నాకు సోదర తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమను, గౌరవాన్ని ఎవరూ తగ్గించలేరు, మార్చలేరు" అని ఆయన స్పష్టం చేశారు.

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. "కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# గోదావరి ఉగ్రరూపం..

## విలీన మండలాల్లో వరద భయం

గోదావరి: గోదావరి ఉగ్రరూపంతో అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో వరద భయం నెలకొంది. కూనవరం, శబరి - గోదావరి సంగమం వద్ద నీటిమట్టం పెరగడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేస్తున్నారు. ఇళ్లల్లోని సామగ్రితో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో ఉండడంతో గత కొన్నేళ్లుగా గోదావరి వరదలకు విలీన మండలాలు అతలాకుతలం అవుతున్నాయి. వరద నేపథ్యంలో ఎటపాక, వీఆర్ పురం, చింతూరు మండలాల్లో పోలీస్ కంట్రోల్ రూంలను అధికారులు ఏర్పాటు చేశారు. రహదారులు నీట మునగడంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దేవీపట్నం మండలంలో గండి పోచమ్మ ఆలయం పూర్తిగా నీట మునిగింది. అటు రాజమండ్రి వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి ప్రస్తుతం 6 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం వస్తుండటంతో.. రేపు ఉదయానికి 8 లక్షల క్యూసెక్కుల వరకు చేరుతుందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, 175 గేట్ల నుంచి వరద నీరు వచ్చింది వచ్చినట్లుగా విడుదల చేయడంతో దిగువన ఉన్న కోనసీమ లంక గ్రామాలకు వరద తాకిడి క్రమంగా పెరుగుతుంది. పి. గన్నవరం మండలం గంటి పెద్దపూడి వద్ద గోదావరి మధ్యలో ఉన్న లంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. లైఫ్ జాకెట్లు తదితర రక్షణ చర్యలు పట్టించాలని రెవెన్యూ అధికారులు హెచ్చరిస్తున్నారు. గౌతమి- గోదావరి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం- కోటిపల్లి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ప్రభావం నేపథ్యంలో అధికారుల అప్రమత్తం అయ్యారు.

## నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక: కేఏ పాల్

హైదరాబాద్: అమెరికాను కాపాడేందుకు మూడో పార్టీ కావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని చెప్పారు. మస్క్ దగ్గర డబ్బు ఉంది, తనకు ఫాలోయింగ్ ఉందని అన్నారు. తన కుమారుడు అమెరికాలోనే పుట్టి పెరిగాడని... తన కుమారుడు అమెరికాకు ప్రెసిడెంట్ కావాలనేదే తన కోరిక అని చెప్పారు. యెమెన్ లో పని చేస్తున్న కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్షపైనా కేఏ పాల్ స్పందించారు. ఈ నెల 16న ఆమెకు శిక్షను అమలు చేయబోతున్నారు. తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మెహదీని 2017లో ఆమె హత్య చేశారు. 2020లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఫైనల్ అప్పీల్ 2023లో రిజెక్ట్ అయింది. ఆమెకు క్షమాభిక్షను ప్రసాదించాలని పాల్ కోరారు. నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్ ప్రధానికి లేఖ రాశానని పాల్ తెలిపారు. ప్రియ ఎన్నో కష్టాలు పడిందని... ఆమె బిజినెస్ పార్ట్ నర్ ఆమెకు నరకం చూపించాడని చెప్పారు. ఆయన నుంచి ఎలా తప్పించుకోవాలో అర్థం కాక ఆయనను హత్య చేసిందని... ఆమె చేసిన హత్యను ఖండిస్తున్నానని... కానీ, ఆమెకు క్షమాభిక్ష పెట్టాలని కోరారు. ఆమెకు క్షమాభిక్ష పెడితే యెమెన్ ప్రెసిడెంట్ ని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తామని చెప్పారు. యెమెన్ లో మహిళలకు రక్షణ లేదని విమర్శించారు.

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## భూమికి తిరిగి వచ్చాక వారం రోజులు క్వారంటైన్‌కు శుభాంశు శుక్లా

ఢిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా భూమికి తిరిగి వచ్చిన అనంతరం వారం రోజుల పాటు క్వారంటైన్‌లో ఉండనున్నారు. యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్-ఎస్) వెళ్లిన శుభాంశు శుక్లా, ఆయనతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు ఈ నెల 14న భూమికి తిరిగి రానున్నారు. జులై 15న కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ కాగానే వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. వ్యోమగాములు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించినందున భూవాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వారం రోజుల పాటు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షంలో వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని కూడా వైద్యాధికారులు అధ్యయనం చేయనున్నారు.

## బాలికపై హత్యాచారం.. ఇరాన్‌లో బహిరంగ మరణశిక్ష అమలు

ఇరాన్: హత్యాచారం కేసులో దోషిగా తేలిన వ్యక్తికి ఇరాన్ అధికారులు బహిరంగంగా మరణశిక్ష అమలు చేశారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బుకాన్‌కు చెందిన ఒక బాలికపై అత్యాచారానికి పాల్పడి, ఆపై హత్య చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. నిందితుడికి బహిరంగంగా మరణశిక్ష విధించాలని బాధిత కుటుంబ సభ్యులతో పాటు ప్రజల నుంచి డిమాండ్లు వచ్చాయి. మార్చిలో నిందితుడికి మరణశిక్ష ఖరారైంది. ఇది అత్యంత భావోద్వేగాలతో ముడిపడిన కేసు కావడంతో కఠిన శిక్ష విధించాలని నిర్ణయించినట్లు ఇరాన్ సుప్రీంకోర్టు తెలిపింది. అంతేకాకుండా బహిరంగ మరణశిక్షను సమర్థించింది. బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు తాజాగా ఈ శిక్షను అమలు చేశారు. హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన కేసుల్లో ఇరాన్‌లో మరణశిక్షలు విధించడం సాధారణంగా జరుగుతుంది. మానవ హక్కుల సంఘాల నివేదికల ప్రకారం, ప్రపంచంలో అత్యధికంగా మరణశిక్షలు అమలు చేసే దేశాల్లో చైనా, ఇరాన్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి.

## భారత్ లో 'ఎక్స్' వినియోగదారులకు గుడ్ న్యూస్

### సబ్ స్క్రిప్షన్ ధరలతో ఇబ్బంది పడుతున్న ఎక్స్ వినియోగదారులు

ఢిల్లీ: ప్రపంచ శ్రీమంతుడు ఎలాన్ మస్క్ ట్విట్టర్ ను కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును ఎక్స్ గా మార్చిన సంగతి తెలిసిందే. అంతేకాదు, అప్పటి వరకు ఉచితంగా ఉన్న ట్విట్టర్ బ్లూ టిక్ ఖాతాలకు పెయిడ్ సబ్ స్క్రిప్షన్ ను తీసుకొచ్చారు. ఈ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ తో మన దేశంలో అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సబ్ స్క్రిప్షన్ ధరలను భారీగా తగ్గించారు. తాజా నిర్ణయం ప్రకారం... నెలకు రూ. 5,130గా ఉన్న ప్రీమియం ప్లస్ సబ్ స్క్రిప్షన్ ధర రూ. 3 వేలకు అందుబాటులోకి రానుంది. రూ. 900గా ఉన్న ప్రీమియం సబ్ స్క్రిప్షన్ ధర రూ. 470కి తగ్గనుంది. యాప్ వర్షన్ లో బేసిక్ ప్లాన్ నెలకు రూ. 244గా ఉన్న ధర రూ. 170కి... ప్రీమియం రూ. 650 నుంచి రూ. 427కి... ప్రీమియం ప్లస్ రూ. 3,470 నుంచి రూ. 2,570కి దిగిరానున్నాయి.

## కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?

హైదరాబాద్: కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. "గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?" అని ఎద్దేవా చేశారు.

## సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మంది మావోయిస్టులు..

ఛత్తీస్‌గఢ్‌లో: లొంగిపోయిన మావోయిస్టులు పౌరులపై దౌర్జన్యాలు, దిశానిర్దేశం లేకపోవడం, సుక్మా-బీజాపూర్ సరిహద్దులో కొనసాగుతున్న భద్రతా చర్యల ఒత్తిడిని ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం 23 మంది మావోయిస్టులు రూ.1.18 కోట్ల బహుమతితో భద్రతా దళాల ముందు లొంగిపోయారని పోలీసులు తెలిపారు. అభుజ్‌మద్ అటవీ ప్రాంతంలో చురుగ్గా ఉన్న 22 మంది మావోయిస్టులు రూ. 37.5 లక్షల బహుమతితో నారాయణ్‌పూర్ జిల్లాలో లొంగిపోయిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. దాదాపు 11 మంది సీనియర్ మావోయిస్టు కార్యకర్తలు లొంగిపోయారు, వీరిలో 35 ఏళ్ల డివిజనల్ కమిటీ సభ్యుడు లోకేష్, అలియాస్ పోడియం భీమా, మరియు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నంబర్ 1 నుండి మరికొందరు ఉన్నారు, ఇది (మావోయిస్ట్) యొక్క బలమైన సాయుధ నిర్మాణంగా పరిగణించబడుతుంది. "ఈ లొంగుబాటు తరంగం మావోయిస్టు ఉద్యమం యొక్క సైద్ధాంతిక పట్టు బలహీనపడుతుందని స్పష్టంగా చూపిస్తుంది. వారి సీనియర్ కార్యకర్తలు సంస్థ యొక్క ఖాళీ వాగ్దానాలతో భ్రమపడి, అమాయక గిరిజనులపై హింసతో విసుగు చెందారు మరియు పెరుగుతున్న అంతర్గత వర్గవాదంతో తీవ్రంగా ప్రభావితమయ్యారు" అని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పి అన్నారు. ఇతర ప్రముఖ మావోయిస్టులలో రమేష్ అలియాస్ కల్మ కేసా, కవాసి మాసా, మద్కం హుంగా మరియు పునేం దేవే ఉన్నారు, వీరికి ఒక్కొక్కరికి రూ. 8 లక్షల రివార్డు ఉంది. "తమ ఆయుధాలను అప్పగించిన 23 మంది మావోయిస్టులలో నలుగురు క్యాడర్లు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రివార్డు, ఒకరికి రూ. 3 లక్షల రివార్డు , మరియు ఏడుగురు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష రివార్డు కూడా ఉంది" అని అధికారి తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులు పౌరులపై జరిగిన దారుణాలు, ఉద్యమంలో దిశానిర్దేశం లేకపోవడం, సుక్మా-బీజాపూర్ జిల్లా సరిహద్దులో నిరంతర భద్రతా దళాల కార్యకలాపాల ఒత్తిడి వంటి కారణాల వల్ల ఆయుధాలు విడిచిపెట్టాల్సి వచ్చిందని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) కిరణ్ చవాన్ తెలిపారు. శనివారం లొంగిపోయిన 32 మంది మావోయిస్టులలో కొందరు ఆమ్దాయి, జగర్గుండ మరియు కెర్లపాల్ ప్రాంతాలలో చురుగ్గా ఉన్నారని అధికారి తెలిపారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తక్షణ సహాయంగా రూ. 50,000 లభించింది. రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు మరియు పునరావాస విధానం కింద వారికి పునరావాసం కల్పించబడుతుంది.

## పాకిస్తాన్‌లో రాజకీయ సంక్షోభం..

### ఆసిమ్ మునీర్ చేతిలో అధికారం, షెహబాజ్ షరీఫ్ పతనమా?

పాకిస్తాన్: పాకిస్తాన్‌లో రాజకీయ అస్థిరత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌ను పక్కనపెట్టి, మునీర్ స్వయంగా అంతర్జాతీయ పర్యటనలు చేస్తూ దేశ విధానాలను నిర్దేశిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవల ఆయన అమెరికా, శ్రీలంక, ఇండోనేసియా వంటి దేశాల్లో పర్యటించడం, షరీఫ్‌ను దాదాపు విస్మరిస్తూ నడిచిన వైఖరి ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. ఆసిమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా ఇవ్వడం, ఆయన అధికారం అపూర్వంగా పెరిగినట్లు సూచిస్తోంది. పాకిస్తాన్ చరిత్రలో ఇది రెండోసారి మాత్రమే ఒక సైనికాధికారికి ఈ హోదా లభించడం, ఇది ఆయన దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా మారినట్లు సంకేతం. అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని తొలగించి, మునీర్ స్వయంగా అధ్యక్ష పదవిని చేపట్టేందుకు కుట్రలు చేస్తున్నారనే పుకార్లు కూడా ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో, షెహబాజ్ షరీఫ్ నాయకత్వం పూర్తిగా నీరసించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు పాకిస్తాన్‌లో మరోసారి సైనిక పాలనకు దారితీసే అవకాశం ఉందని భయాలు వ్యక్తమవుతున్నాయి. 1977లో జియా-ఉల్-హక్ చేపట్టిన సైనిక తిరుగుబాటు లాంటి సంఘటనలు మళ్లీ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, మునీర్ అధికారం మరింత బలపడితే, దేశంలో ప్రజాస్వామ్యం మరింత బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ సంక్షోభం దేశ రాజకీయ భవిష్యత్తును గాఢంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద నివేదికపై స్పందించిన రామ్మోహన్ నాయుడు

### విమాన ప్రమాదంపై నివేదిక సమర్పించిన ఏఏఐబీ

అమరావతి: అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తక్షణమే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) సమర్పించిన ప్రాథమిక నివేదికపై ఆయన స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మనకు ఉన్నారని, వారు విమానయాన రంగానికి వెన్నుముక వంటి వారని మంత్రి అన్నారు. వారే విమానయాన రంగానికి ప్రధాన వనరులని, వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎటువంటి నిర్ధారణకు రాకుండా తుది నివేదిక కోసం వేచి చూద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో అనేక సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుందని అభిప్రాయపడ్డారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబీ 15 పేజీలతో కూడిన ప్రాథమిక నివేదికను ఇటీవల సమర్పించింది. విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఆ నివేదికలో పేర్కొంది. ఒక పైలట్ మరో పైలట్‌ను ఆ స్విచ్ ఎందుకు ఆపివేశావని ప్రశ్నించగా, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరొక పైలట్ చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. కాక్‌పిట్‌లో పైలట్ల చివరి మాటలు ఇవేనని ఏఏఐబీ తెలిపింది. ఆ తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని పేర్కొంది.

# పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?




శనివారం ఆయన సుదీర్ఘమైన ఓ పోస్ట్ ఉంచారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కుతో పాటు, నిరసన వ్యక్తం చేయడం అనేవి ఒక పునాది వంటివి. ప్రజలు తమ సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం కోరడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ, దురదృష్టశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కులను, చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంది. పోలీసు యంత్రాంగాన్ని, వారి అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ ప్రశ్నించే గొంతుకలను నిర్దాక్షిణ్యంగా నొక్కేస్తున్నారు. అది ఏ స్థాయికి చేరిందంటే, అసలు మనం అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక నియంతృత్వంలోనా? అనే సందేహం కలుగుతోంది'. 'ప్రజలు తమ సమస్యలు లేవనెత్తినా, వారికి మద్దతుగా విపక్షం గళం విప్పినా ప్రభుత్వం సహించడం లేదు. దారుణంగా వేధిస్తున్నారు. లేని కేసులు సృష్టిస్తూ వారి గళాన్ని నొక్కడంతో పాటు, అసలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారే ఉండకూడదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్రంలో ఏ ఒక్కరిని కూడా ఈ ప్రభుత్వం విడిచిపెట్టడం లేదు. అలా ప్రజాస్వామ్య స్ఫూర్తి, పౌర హక్కులకు తీవ్ర భంగం కలిగిస్తున్నారు'. 'దీని వెనక ఉన్న ప్రధాన ఉద్దేశం ఒక్కటే. ఒక పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించడంతో పాటు, ప్రతిపక్షం అనేది లేకుండా చేయాలి. అలాగే ప్రశ్నించే ఏ గొంతుకా ఉండొద్దు'. అదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైఎస్ జగన్ ఆగ్రహం

'ప్రతి కేసుకు సంబంధించి ఒక ముగ్గురు, నలుగురి పేర్లు పెట్టి.. ఇంకా ఇతరులు అని రాస్తున్నారు. ఆ విధంగా తాము టార్గెట్ పెట్టుకున్న వారిని ఆ తర్వాత ఆ కేసులో జోడిస్తున్నారు. నా ప్రతి పర్యటనలో కూడా ప్రజలెవ్వరూ రాకుండా, తీవ్ర నిర్బంధం విధిస్తున్నారు. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు నోటీసులు జారీ చేయడమే కాకుండా, వారిని ముందస్తుగా హౌజ్ అరెస్ట్ చేస్తున్నారు. చివరకు రైతులను కూడా ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. వారు రాకుండా నియంత్రించే కుట్ర చేస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ చెక్‌పోస్టులు పెట్టి, అడ్డుకుంటున్నారు'. రాష్ట్రంలో ఉన్నది ఒకే ఒక విపక్షం. ప్రజా సమస్యలపై పోరాడేది కూడా విపక్షమే. కానీ మా పార్టీని కూడా అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ.. అణిచివేసే ప్రయత్నాన్ని సీఎం చంద్రబాబుగారు నిరంతరం కొనసాగిస్తున్నారు. లేని కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం, ఆ విధంగా దారుణంగా వేధించడం పరిపాటిగా మారింది. ఆ విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించడమే కాకుండా, వాయిస్‌లెస్ పీపుల్ వాయిస్‌ను నొక్కేస్తున్నారు'. విధంగా అడ్డగోలు హామీలిచ్చి, ఏవీ అమలు చేయకుండా ఉన్న తమను ఎవరూ ప్రశ్నించకూడదు. వాటిపై ఎవరూ మాట్లాడకూడదు అనే విధంగా ఈ ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరిస్తోంది'.

ఫిబ్రవరి 19, 2025. గుంటూరు మిర్చియార్డు.

దారుణంగా ధరలు పతనం కావడంతో, మిర్చి రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకుని, వారిని పరామర్శించేందుకు గుంటూరు మిర్చియార్డును సందర్శించాను. మిర్చి ధరలు రూ.27 వేల నుంచి ఏకంగా రూ.8 వేలకు పడిపోయాయి. ఆ పరిస్థితుల్లో నేను గుంటూరు మిర్చియార్డు సందర్శించి, ఆ రైతులను పరామర్శిస్తే కేసు నమోదు చేశారు.

ఏప్రిల్ 8, 2025. శ్రీ సత్యసాయి జిల్లా. రామగిరి.

'టీడీపీ మూకల చేతిలో దారుణహత్యకు గురైన మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో పర్యటించాను. దానిపైనా కేసు నమోదు చేశారు. వైయస్సార్‌సీపీ రాప్తాడు నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైనా కేసు పెట్టారు.

జూన్ 11. 2025. ప్రకాశం జిల్లా పొదిలి.

'ఏ మాత్రం గిట్టుబాటు ధర లేక నానా ఇక్కట్లు పడుతున్న పొగాకు రైతులను పరామర్శకు వెళ్తే ఏకంగా మూడు కేసులు నమోదు చేశారు. పొగాకు బోర్డు సూచన మేరకు రైతులు 20 శాతం పొగాకు ఎక్కువ సాగు చేశారు. కానీ, ధరలు మాత్రం దారుణంగా పతనమయ్యాయి. ఈ పరిస్థితుల్లో నేను పొగాకు రైతుల పరామర్శకు వెళ్తే 3 కేసులు పెట్టారు. 15 మంది రైతులను జైళ్లకు పంపడంతో పాటు, నలుగురిని అరెస్టు చేశారు. చివరకు న్యాయస్థానం కూడా ఈ చర్యను తప్పు బట్టింది.

జూన్ 18, 2025. పల్నాడు జిల్లా సత్తెనపల్లి.

'గత ఏడాది ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పోలీసుల దారుణ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న మా పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్తే, అక్కడా కేసులు నమోదు చేశారు. 5 కేసులు నమోదు చేయడంతో పాటు, ఏకంగా 131 మందికి నోటీసులు జారీ చేశారు. ఇంకా సినిమా పోస్టర్లు ప్రదర్శించిన ఇద్దరిని అరెస్టు చేశారు.

**జూలై 9, 2025. బంగారుపాళ్యం. చిత్తూరు జిల్లా.**

'ఏ మాత్రం కొనుగోళ్లు లేక తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన తోతాపురి మామిడి రైతులను పరామర్శించేందుకు చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంలోని మార్కెట్‌యార్డును సందర్శిస్తే.. అక్కడా ఏకంగా 5 కేసులు నమోదు చేశారు. 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజులు గడిచినా, వారి అరెస్టు చూపలేదు. కోర్టులో ప్రవేశపెట్టలేదు. వారంతా ఇంకా పోలీసుల అదుపులోనే ఉన్నారు.

# కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు..

మొదటి పేజి తరువాయి



కర్ణాటక ముఖ్యమంత్రి పీఠం కోసం కొంతకాలంగా వివాదం రేగుతున్న విషయం తెలిసిందే. డీకే శివకుమార్ సీఎం పదవిని ఆశిస్తుండగా.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన సీటును వదులుకోవడానికి ఇష్టపడడంలేదు. ఈ విషయంపై ఇటీవల డీకే వర్గం ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలతో కర్ణాటక కాంగ్రెస్ లో దుమారం రేగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు జరుగుతుందని డీకే వర్గం నేతలు అంటున్నారు. అయితే, ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఈ వివాదం ఇలా కొనసాగుతుండగా తాజాగా శుక్రవారం బెంగళూరులో అడ్వొకేట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కెంపెగౌడ జయంతి వేడుకలకు డీకే శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీకే మాట్లాడుతూ.. సభలో చాలా కుర్చీలు ఖాళీగానే ఉన్నప్పటికీ లాయర్ మిత్రులు కూర్చోవడంలేదని అన్నారు. కుర్చీ విలువ బహుశా మీకు తెలిసి ఉండకపోవచ్చని, ఖాళీగా కనిపిస్తే వెంటనే కూర్చోవాలని వ్యాఖ్యానించారు. తాము కుర్చీ కోసం ఎంతగానో ఆరాటపడతామని చెబుతూ మీరు మాత్రం ఇతరుల కోసం కుర్చీని త్యాగం చేస్తున్నారని చెప్పారు. దీంతో సభలో నవ్వులు విరిసాయి. కర్ణాటక సీఎం కుర్చీని దృష్టిలో పెట్టుకునే డీకే ఈ వ్యాఖ్యలు చేశారని స్పష్టంగా తెలిసిపోతోందంటూ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

## - మంత్రి సత్యకుమార్

### గాంధీనగర్‌లో పారిశుద్ధ్య సమస్య వినగానే స్పందన, రెండు గంటల్లోనే పరిష్కరించిన మంత్రి



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్ ): ధర్మవరం పట్టణంలోని 18వ వార్డు గాంధీనగర్‌లో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన పాదయాత్రను కొనసాగించారు. ప్రజల మధ్య నడుచుకుంటూ వెళ్లిన మంత్రి స్థానికుల నుండి సమస్యలు నేరుగా విన్నారు. వార్డులోని మహిళలు మరియు కాలనీవాసులు, రైల్వే గేట్ సమీప ప్రాంతంలో చెట్లు, చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపించడం, దోమల తీవ్రత పెరగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తో వాపోయారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, రెండు గంటలలోపు అక్కడ జెసిబి వాహనం పంపించి చెత్తను పూర్తిగా తొలగింపజేశారు. ప్రజల ఆరోగ్యం తమకు ముఖ్యమని, ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో పార్కును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా వచ్చిన ప్రజా విజ్ఞాపనను గంటల వ్యవధిలోనే పరిష్కరించినందుకు మంత్రికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% ప్రజల ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత అని ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఎన్నికల హామీలపై నిలదీయండి

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఎన్నికల హామీలు అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో సుపరిపాలన పేరుతో గ్రామాల్లో తిరుగుతున్న కూటమినేతలను పార్టీ శ్రేణులు ,ప్రజలు, ఎన్నికల హామీలు ఎందుకు అమలుచేయలేదో నిలదీయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు.శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి ,జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో )సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ తో పాటు మరో 143 హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి ఏడాదైనా వాటిని అమలు చేయకుండా ప్రజలను తీవ్ర మోసం చేస్తున్నారని కదిరి బాబురావు విమర్శించారు. సుపరిపాలన పేరుతో గ్రామాలకు వచ్చే టీడీపీ నేతలను యువకులకు నిరుద్యోగ భృతి ,ఉపాధి అవకాశాలు ఎక్కడా అని ,మహిళలకు ఉచిత బస్సు ,ఆడబిడ్డ నిధి ,విద్యార్థుల తల్లులు తల్లికి వందనం బిడ్డలందరికి ఎందుకు ఇవ్వలేదో ,రైతులకు అన్నదాత సుఖీభవ ఎందుకు ఇవ్వలేదో నిలదీయాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి ప్రజల మన్నలు పొందిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

# శ్రీ మదన వేణుగోపాలస్వామి కళ్యాణ మండపం వద్ద వాహనాలు నిలపరాదు

## కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈ మండపము మదన వేణుగోపాల స్వామి దేవస్థానానికి సంబంధించింది కళ్యాణ మండపం ఇచ్చట వాహనాలు నిలుపు రాదు నిలిపిన యడల దేవాదాయ శాఖ వారు తీసుకున్న చర్యలకు బాధ్యులు కలదు. ఎందుకనగా మండపం చుట్టూరు వాహనాలు ఉంటే అసలీల కార్యక్రమాలకు అడ్డాగా మారిందని మరియు, మూత్ర విసర్జన చేస్తున్నారని ఈనెల 20వ తేదీ లోపల అక్కడ ఉన్న వాహనదారులు తీసివేయవలసిందిగా శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. వాహనాలు అట్లు తీయని యడల దేవస్థానం వారు తీసుకున్న చర్యలకు బాధ్యులు అవుతారు.

# అంగరంగ వైభవంగా శనివారం అభిషేక పూజా కార్యక్రమాలు..



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఆషాడమాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న అనారోగ్య సమస్యలు, చీడ, పీడ దోషాలు, నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం, తొలగిపోతు ఉన్నాయి,అలాగే ఆషాడమాసంలో స్వామివారి ఒడిలో అమ్మ వారు ఉంటారు కనుక అప్పుడు అమ్మవారిని దర్శించుకోవడం వలన ఋణ బాధలు తొలగిపోయి లక్ష్మీ కటాక్షం కలుగుతుందని ప్రగాఢ నమ్మకం, అలాగే స్వామి మా సమస్య ఎమి ఉన్న అయన మాకు తెలియజేస్తూ మాకు పరిస్కారం తెలుపుతూ అందుబాటులో ఉంటూ ఉన్నారు అని స్వామి వారు నాడి పట్టుకొని ఆరోగ్యపరంగా ఏ సమస్య ఉన్న మాకు తెలియజేసి తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారని తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# పాలనలో 'కూటమి' విఫలం - ఇంచార్జి దద్దాల



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఎన్నికల సమయలో అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేసారని విమర్శించారు.. పామూరు టౌన్ లోని స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ) కార్యక్రమంపై మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ " అనే క్యూఆర్ కోడ్ ఉండే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కష్టపడిన కార్యకర్తలను గుర్తుపెట్టుకొని, వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యత వారికే ఇస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలపై దాడులు ఎక్కవయ్యాయన్నారు.అక్రమ అరెస్టులతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజలు మోసపోయారని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దన్నారు..పార్టీ పూర్వవైభవం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అలాగే మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే నేతగా ఇప్పటికి వైయస్ జగనన్న పై ప్రజల్లో ఆదరణ ఉందని అన్నారు.. నియోజకవర్గంలో 2029 ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి గార్ల మాట్లాడుతూ చంద్రబాబు హామీలను నమ్మి ప్రజలు ఓట్లే వేస్తే ప్రజలను మోసగించారని ఆరోపించారు.అంబేద్కర్ రాజ్యాంగ కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు.ప్రతి ఇంటికి వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి సీఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మనం అందరం దద్దాల నారాయణ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి,చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, యాదల సాయి కిరణ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాష,జొన్నలగడ్డ గోవిందయ్య,షేక్ గయాజ్, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, చెనికల శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు,గంధం ఏసురత్నం, మిరియం రామారావు, బద్రిస్వామి రంగారెడ్డి, మెడిబలిమి గురవయ్య,సుభాషిణి, పద్మావతి, తాతపూడి రాము,పిన్నిక రత్తయ్య,మోరబోయిన రాధాకృష్ణ, కందుల శివరామిరెడ్డి,కోడూరి లక్ష్మీనారాయణ రెడ్డి,సీహెచ్ బాలిరెడ్డి,ఎలిక అచ్చయ్య, తవ్వ సాగర్ రెడ్డి,ఎం 80 నాయబ్ రసూల్,రేగలగడ్డ నాగరాజు,సైకం సుబ్బారెడ్డి,పాలేటి ప్రేమ్ కుమార్,షేక్ కాలేషా,పఠాన్ రసూల్ ఖాన్,సూరిపోగు మాల్యాద్రి,మర్రి రాజు,రాచకొండ మహేంద్ర, చెనికల వెంగళరావు,షేక్ నాగూర్ బాష,చల్లా నారాయణ యాదవ్,కోటపాటి మాలకొండయ్య, గిరిబాబు యాదవ్, మితికాల బాలకృష్ణ,షేక్ రసూల్,నాగిని రసూల్,ఇర్రి వెంకటేష్,మన్నెం మాధవ,కోడూరి రామసుబ్బారెడ్డి, దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, పుట్లూరి రవీందర్ రెడ్డి, బోసురెడ్డి,షేక్ షబ్బీర్, సూరిపోగు నారాయణ,బోయ్యల్ల మహేష్, బోయల్లా మల్లికార్జున రెడ్డి, బోయల్లా తిరుపతి రెడ్డి, ఆంద్ర ఏసు, నీరుకట్టు శ్రీనివాసులు,షేక్ మహబూబ్ బాష, నీరుకట్టు కొండలరావు, పిరికిటి వెంకటనారాయణ, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పోలు ఐబోయిన నరసింహ రావు, గాజులపల్లి శ్రీనివాసుల రెడ్డి, పబ్బత్తి సూరి, మంచికట్టి మధుసూదన్ రావు, తవ్వ మాలకొండారెడ్డి, తాళ్ల నాగేశ్వరరెడ్డి, పోలు బాలురెడ్డి,ఇజ్రాయెల్, షైక్ రసూల్, సైకం నారాయణ రెడ్డి, మారాంరెడ్డి మాలకొండారెడ్డి, నీరుకోట్టు కొండలరావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వాకములవారిపాలెం గ్రామంలో

# వరిగడ్డి వామిదగ్ధం



లింగసముద్రం, మండల రిపోర్టర్ - కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీ వాకమల్లవారిపాలెంలో మన్నెం ఆదినారాయణ అనే రెత్తు వరిగడివామి దగ్ధంమైనది 15000 దాక నష్టం జరిగిందని రైతు వాపోయారు.

# పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు పాల్గొనడం జరిగింది.

# మద్దికేర రైల్వే స్టేషన్ లో ఎక్కువ రైళ్లను ఆపేలా చేయండి

## డాక్టర్ ఎ రామ్మోహన్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 13 (శుభోదయం న్యూస్ ): కర్నూలు జిల్లా మద్దికేరి రైల్వే స్టేషన్లో గతంలో 14 రైలు లాగేవని ప్రస్తుతం ఆరు రైలు మాత్రమే ఆగుతున్నాయని ఎక్కువ రైళ్లు ఆగేలాచర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా బిజెపి కళాకారుల సంఘం కన్వీనర్ డా,ఎస్ రామ్మోహన్, లాయర్ చంద్రశేఖర్ బిజెపి మద్దికేరమండల ప్రెసిడెంట్ శంకర్ బాబు, స్టేట్ రోజ్గార్ జాబ్ మేళా కార్యక్రమం నంద భాగంగా మద్దికేర రైల్వే స్టేషన్ నందు 14 గతంలో 14 రైళ్లు ఆగేవి రాకపోకలు ఉండేవి రాజధానికి పోవడానికి వీలు లేకుండా అయిపోయినది రాజధానికి పోవడానికి రావడానికి విద్యార్థులకు గాని రైతులు గాని సౌకర్యంగా ఉండేది తక్కువ ధరలో ఎక్కువ ప్రయాణ సౌకర్యంరైల్వే మాత్రమే ఉండేది కరోనా సమయం నుండి మద్దికేర స్టేషన్ నందు ఆరు రైళ్లు మాత్రమే కేవలం ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా అధికారులకు రైల్వే వినతిపత్రం ద్వారా అందజేశారు.

## రైల్వే బోర్డు మెంబర్ ప్రతాప్ సింగ్ ను

# ఘనంగా సన్మానించిన జీ ఏ నజీర్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 13 (శుభోదయం న్యూస్) : రైల్వే బోర్డు మెంబర్ విజయ్ ప్రతాప్ సింగ్ ను ఐఓసీ లైసెన్సీ జిఎన్జీ శనివారం రైల్వే గెస్ట్ హౌస్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూవిజయ్ ప్రతాప్ సింగ్ (రైల్వే బోర్డు సభ్యులు, న్యూ ఢిల్లీ), ఒక దూరదృష్టి గల, ప్రగతిశీల అధికారి. 2017%-%18 సంవత్సరంలో గుంతకల్ డివిజన్ లో డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం)గా సేవలందించారు. ఆ కాలంలో నాకు ఆయనతో అత్యంత సన్నిహితంగా పనిచేసే అవకాశం లభించింది. స్నేహపూర్వకంగా ఆయనతో మంచి అనుబంధం ఏర్పడింది. ఆయన లోని ఆదరణీయ స్వభావం, నేతృత్వ గుణాలు, సేవాప్రవృత్తి ప్రతి ఒక్కరిపై మంచి ప్రభావం చూపాయి. ఆయన నాయకత్వంలో గుంతకల్ డివిజన్ ఆదాయ వృద్ధిలో మరియు ఆపరేషనల్ ప్రామాణికతలో గణనీయమైన పురోగతిని సాధించింది. అలాగే, కొత్తగా గుంతకల్ రైల్వే స్టేషన్ రూపకల్పనలో మరియు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు, ఇది ఆయన దూరదృష్టిని మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను చూపిస్తుంది.

# కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శించుకున్న....

## కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 13 (శుభోదయం న్యూస్): కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ శనివారం దర్శించుకున్నారు ఆలయ అర్చకులు ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## 11 నెలల చిన్నారికి రక్తదానం చేసిన

# ఆర్.ఎం.పి డాక్టర్ మహమ్మద్ రఫీ




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 13 (శుభోదయం న్యూస్) : 11 నెలల చిన్నారికి రక్తదానం చేశారు పాత కొత్తచెరువు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మహమ్మద్ రఫీ లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ రక్తం అవసరం కాక ఆర్ఎంపీ డాక్టర్ మహమ్మద్ రఫీకి ఫోన్ ద్వారా సంప్రదించాడు దీంతో ఆయన గోపి బ్లడ్ బ్యాంకు వచ్చి రక్తదానం చేశారు.

## వైసిపి నాయకుని కుటుంబాన్ని ఓదార్చిన

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 13 (శుభోదయం న్యూస్): మొలకలపెంట గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు దండు పార్థునాయుడు గత కొద్దిరోజు క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే శనివారం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతిరెడ్డి ములకలపెంట గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు తమ కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా చెప్పారు

## రోజ్ గర్ మేళాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన...... కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 13 (శుభోదయం న్యూస్) : రోజ్ గర్ కార్యక్రమంలో భాగంగా శనివారం రైల్వే క్లబ్ లో కేంద్ర భారీ పరిశ్రమలసహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వలన గావించారు.

## లేపాక్షి శిల్పకళ మహాద్భుతం..

వీరభద్ర ఆలయాన్ని సందర్శించిన మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణి దేవి..

ఘనంగా స్వాగతం పలికి సత్కరించిన ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్..



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శిల్పకళ ఆలయం మహా అద్భుతమని భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ వాణి దేవి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆమె లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించారు. ఆమెకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఘనంగా ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గైడ్ విరుపన్న ఆమెకు దేవాలయంలోని విశిష్టతను తెలియజేశారు. దేవాలయంలోని వేలాడే స్తంభం ఏడు చెరువుల నాగేంద్రుడు నాట్యమండపం వటపత్ర సాయి తదితర విషయాలను తెలుసుకున్నామే ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయంలోని ఆశీర్వాద మండపంలో ఆమెకు దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున చైర్మన్ రమానందం ఘనంగా సత్కరించారు. అనంతరం ఏకశిలా నంది వద్ద కొద్దిసేపు చైర్మన్ తో దేవాలయ నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు.

## అయ్యప్ప స్వామి గుడికి విరాళం



లేపాక్షి, మండల రిపోర్టర్ - అమరేష్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణన్నికి తనవంతుగా శ్రీ బొడ్డప్ప గారి నాగభూషణ రెడ్డి 10,116 విరాళంగా అదించిన ఇంతే కాకుండా మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ షేక్ రసీదును పరామర్శించిన ఇంచార్జి దద్దాల



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు టౌన్ లో వైసీపీ 3వ ఎంపీటీసీ, వైస్ ఎంపిపి షేక్ రషీద్ ఇటీవల షుగర్ వలన కాలి వెళ్ళు తీసివేయడం కారణంగా ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తీసుకొని ఈరోజు ఆయన పరామర్శించిన కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు ఆరాతీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, యాదల సాయికిరణ్ ,షేక్ చాంద్ బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య ,గట్ల విజయ భాస్కర్ రెడ్డి,బారా షరీఫ్, శ్రీరామ శ్రీనివాసులు,చెనికల శ్రీనివాసులు, పిన్నిక రత్తయ్య, కాలేశా, గాయక వాడ సుభాషిని, పద్మ ,ఎం 80నాయబ్ రసూల్, షేక్ గయాజ్ భాష, షేక్ రసూల్, షేక్ రసూల్, ఖాశీం, బాల ఆచారి,రజాక్,మితికాల బాలకృష్ణ,రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోషల్ మీడియా అధ్యకుడు మర్రి రాజు పుట్టినరోజు వేడుకలు

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): వైయస్ఆర్ సీపీ కనిగిరి నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు పుట్టినరోజు సందర్భంగా పామూరు పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ముందుగా నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్రి రాజును దుశ్శాలువతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కి మరియు పామూరు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, యాదల సాయి కిరణ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాష,జొన్నలగడ్డ గోవిందయ్య,షేక్ గయాజ్, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, చెనికల శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు,గంధం ఏసురత్నం, మిరియం రామారావు, బద్రిస్వామి రంగారెడ్డి, మెడిబలిమి గురవయ్య,సుభాషిణి, పద్మావతి, తాతపూడి రాము,పిన్నిక రత్తయ్య,మోరబోయిన రాధాకృష్ణ, కందుల శివరామిరెడ్డి,కోడూరి లక్ష్మీనారాయణ రెడ్డి,సీహెచ్ బాలిరెడ్డి,ఎలిక అచ్చయ్య, తవ్వ సాగర్ రెడ్డి,ఎం 80 నాయబ్ రసూల్,రేగలగడ్డ నాగరాజు,సైకం సుబ్బారెడ్డి,పాలేటి ప్రేమ్ కుమార్,షేక్ కాలేషా,పఠాన్ రసూల్ ఖాన్,సూరిపోగు మాల్యాద్రి,మర్రి రాజు,రాచకొండ మహేంద్ర, చెనికల వెంగళరావు,షేక్ నాగూర్ బాష,చల్లా నారాయణ యాదవ్,కోటపాటి మాలకొండయ్య, గిరిబాబు యాదవ్, మితికాల బాలకృష్ణ,షేక్ రసూల్,నాగిని రసూల్,ఇర్రి వెంకటేష్,మన్నెం మాధవ,కోడూరి రామసుబ్బారెడ్డి, దేవిరెడ్డి జనార్ధన్ రెడ్డి, పుట్లూరి రవీందర్ రెడ్డి, బోసురెడ్డి,షేక్ షబ్బీర్, సూరిపోగు నారాయణ,బోయ్యల్ల మహేష్, బోయల్లా మల్లికార్జున రెడ్డి,



బోయల్లా తిరుపతి రెడ్డి, ఆంధ్ర ఏసు, నీరుకట్టు శ్రీనివాసులు,షేక్ మహబూబ్ బాష, నీరుకట్టు కొండలరావు, పిరికిటి వెంకటనారాయణ, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పోలు లుబోయిన నరసింహ రావు, గాజులపల్లి శ్రీనివాసుల రెడ్డి, పబ్బత్తి సూరి, మంచికట్టి మధుసూదన్ రావు, తవ్వ మాలకొండారెడ్డి, తాళ్ల నాగేశ్వరరెడ్డి, పోలు బాలురెడ్డి,ఇజ్రాయెల్, షైక్ రసూల్, సైకం నారాయణ రెడ్డి, మారాంరెడ్డి మాలకొండారెడ్డి, నీరుకోట్టు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గత ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల నుండీ అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిలను తాము అధికారం చేపట్టిన వెంటనే చెల్లించినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రైతుల వద్ద నుండి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ధాన్యం సొమ్మును నెలలోపు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. ఏడాది ప్రకృతి అనుకూలించడంతో కృష్ణా డెల్టాకు సకాలంలో సాగునీటిని విడుదల చేశామన్నారు. గత ఐదేళ్లుగా సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కాలువలు పూడుకుపోయి రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతుల ఇబ్బందులను గమనించిన తమ ప్రభుత్వం వర్షాలు ప్రారంభం కావడానికి ముందే పంట కాలువల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ద్వారా పంటకాలువల పూడికలు తీయించి సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని అర్హత గల రైతులందరికీ ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు తదితర యంత్ర పరికరాలు రాయితీ పై



ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా ఆధునీకరణ అభివృద్ధి పనులకు ఈ ఏడాది కాలంలో రూ.85 లక్షల ఖర్చు చేసినట్లు వివరించారు. పాడి రైతులకు సహాయం చేయూత నిచ్చేందుకు రూ. 3.26కోట్ల ఖర్చుతో 186 మినీ గోకులం షెడ్లు నిర్మించినట్లు యార్లగడ్డ వివరించారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరావు, కొలుసు రవీంద్ర, గొడ్డల చిన్న రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోసూరి వెంకటేష్, అన్నే అంజి బాబు, అన్నే హరి కృష్ణ, మల్లంపాటి బన్ను, మూల్పూరి లక్ష్మి ప్రసాద్, గూడపాటి దుర్గ ప్రసాద్, కోనేరు సందీప్, ముల్పూరి భాను, జస్థి కిషోర్, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సుర్యం, గుడవల్లి నరసయ్య, అల్లా గోపాలకృష్ణ, దొంతు చిన్న, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కసర్నేని రంగబాబు, పుట్ట సురేష్, తంగిరాల శ్రీనివాస్, తెలుగు యూవత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, జనసేన నాయకులు చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.....

# నేడు బల్లికురవలో ఉచిత మెగా వైద్య శిబిరం

బల్లికురవ, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ప్రజలకు స్థానిక బల్లికురవ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నరసరావుపేట తేజ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నేడు నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం,అజాగ్రత్తగా వ్యవహరిస్తారని,వారికి అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి నలుగురు డాక్టర్లు రానున్నట్టు తెలిపారు. డాక్టర్ బొట్ల రఘు ప్రసాద్ ఎం ఎస్ ఆర్ తో ఎముకలు కీళ్లు నరములు వైద్య నిపుణులు, డాక్టర్ బొట్ల పార్వతి ఎంబిబిఎస్ డి జి ఓ స్త్రీల వ్యాధులు మరియు ప్రసూతి వైద్య నిపుణులు, డాక్టర్ బోట్ల రంగతేజ ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్ జ్వరము బిపి వైద్య నిపుణులు, డాక్టర్ శ్రావణి కర్నాటి ఎమ్మెస్ ఓ బి జి ఎఫ్ ఎం ఎస్ డి ఎం ఎస్ స్త్రీల వ్యాధులు ప్రసూతి వైద్య నిపుణులు సంతాన సాఫల్యతా మరియు లాప్రోస్కోపీ నిపుణులు రానున్నట్లు తెలిపారు. ఈ చక్కని సదవకాశాన్ని బల్లికురవ మరియు పరిసర ప్రాంతాల ప్రజల ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఉచితంగా ఎముకలు కీళ్లు నరముల వ్యాధులు అన్ని రకాల జ్వరములు టీవీ ఆయాసం ఆస్తమా పక్షవాతం రుమటాయిడ్ బిపి షుగర్, ఆర్థరైటిస్ గర్భిణీ స్త్రీలు మరియు స్త్రీ సంబంధిత గర్భకోశ మొదలగు వ్యాధులను పరీక్షించబడతాయని తెలిపారు. సంతాన సాఫల్యతకు పరీక్ష చేసి చికిత్స ఇవ్వబడునని తెలిపారు.ఉచిత కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ చేయబడునని తెలిపారు. షుగర్ బిపి సిబిపి కీళ్ల నొప్పులకు సంబంధించిన యూరిక్ యాసిడ్ పరీక్షలు ఉచితంగా చేయబడిన తెలిపారు. ఈ సబిరంలో రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వబడినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం క్యాంపు ద్వారా వచ్చే పేషంట్లకు నరసరావుపేట తేజ నర్సింగ్ హోమ్ నందు ఓపి ఉచితంగా ఇవ్వబడునని ఎక్స్రే ఇతర టెస్టులపై 20 శాతం రాయితీ ఇవ్వబడనని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్ష ఉచితంగా చేయబడినని తెలిపారు.

### పెట్టుబడి డబ్బు వారంలో రెట్టింపు అంటూ సోషల్ మీడియాలో

# ప్రముఖుల ఇంటర్వ్యూలతో నకిలీ వీడియోస్

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్, అప్రమత్తంగా ఉండండి

ఇది సైబర్ మోసగాళ్ల పన్నాగం అని గుర్తించడండి

కె.నరసింహ ఎస్పి, సూర్యాపేట జిల్లా..




సూర్యాపేట జిల్లా, శుభోదయం న్యూస్: ప్రస్తుత సమాజంలో సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తో కూడిన అత్యాధునిక మొబైల్స్ అందుబాటులో ఉంటున్నాయి, ప్రజల ఆశను, అవసరాలను, అవగాహన లోపాన్ని అవకాశంగా చేసుకుని కొత్త తరహాలో సైబర్ మోసగాళ్ళు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోసేచేస్తున్నారు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రముఖ వ్యక్తుల, ప్రజా ఆదరణ పొందిన వ్యక్తుల యొక్క నకిలీ వీడియోస్ సృష్టించి సైబర్ మోసగాళ్ళు ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేస్తున్నారు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో అనగా ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పబ్లిక్ యాప్ ఇలా రకరకాల సోషల్ మీడియా యాప్ ల నందు వైరల్ చేస్తున్నారు. ప్రజా ఆదరణ పొందిన రాజకీయ, సినీ ప్రముఖుల, క్రీడాకారుల, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగుల, కేంద్ర సర్వీస్ లో ఉన్న ఉద్యోగుల, ప్రముఖ సంస్థల చైర్మెన్ ల, సామాజిక సేవలో ఉన్న వ్యక్తుల యొక్క వీడియోలను సృష్టించి ప్రభుత్వ పతకాలు, మ్యుచువల్ ఫండ్స్, బ్యాంకింగ్ రంగాలు, ఫిక్షుడ్ డిపాజిట్, ఆన్లైన్ ట్రేడింగ్, షేర్స్ కొనడం మొదలగు వాటిలో డబ్బులు పెట్టుబడి పెట్టగా వారం రోజుల్లో అవి రెట్టింపు అవుతాయి, మంచి లాభం వస్తాయి అని మీరు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందండి అని వీడియోలు సృష్టించబడుతున్నాయి. వీటిని చూసిన చాలామంది అమాయక ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టీ ఆర్థికంగా నష్టపోతున్నారు అని ఎస్పీ తెలిపారు. ఇలాంటి వీడియోలు నుండి ప్రజలు అప్రమత్తంగా ఉంది ఎవరు ఆర్థిక మోసాలకు గురి కావొద్దు అని కోరారు.

## ఫోన్ కొనివ్వలేదని పురుగు మందు తాగి ఆత్మహత్య



కర్నూలు జిల్లా, శుభోదయం న్యూస్: దేవనకొండ మండలం బంటుపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సెల్ఫోన్ కొనివ్వలేదన్న కారణంతో సంజీవులు, రాధమ్మ దంపతుల కుమారుడు శ్రీనాథ్గౌడు (16) జూన్ 9వ తేదీన పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే కర్నూలు ఆస్పత్రికి తరలించగా, నెల రోజుల చికిత్స అనంతరం గురువారం రాత్రి మృతిచెందాడు. కాగా, శ్రీనాథ్గౌడు ఇటీవలే పదో తరగతి పూర్తి చేసుకున్నాడు.

## 'మా భూములు మాకే కావాలి'



మణుగూరు, శుభోదయం న్యూస్: మణుగూరు మండలంలో ఓసి విస్తరణలో భాగంగా శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఆదివాసీ రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు మా భూములను సింగరేణికి అక్రమంగా కట్టబెట్టాలని చూస్తుందని, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా గ్రామసభ నిర్వహించకుండా సంతకాల సేకరణ చేపట్టడం అమానుషమని మండిపడ్డారు. ఎమ్మార్వో, ఎంపీడీవోలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పామాయిల్ మెగా ప్లాంటేషన్

- వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు



కోనిజర్ల, జులై 12, రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): మండలం కేంద్రం అంజనాపురం గ్రామంలో నిర్వహించిన పామాయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రోత్సాహం తో తిరుమలాయపాలెం మండలం లో 25 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నానన్నారు.మొక్కలు నాటే సమయంలో రైతులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.శాస్త్రవేత్తలతో సదస్సులు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. పేద రైతులకు కూడా సబ్సిడీపై అధిక మొత్తంలో పామాయిల్ మొక్కలు ఇచ్చే విధంగా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఆయన విన్నవించారు.తిరుమలాయపాలెం మండలం లో కూడా పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని గాద్రెజ్ కంపెనీ ప్రతినిధులను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దరిశెట్టి, కొన్ని పార్టీల ప్రజాసంఘాల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## పోచమ్మ తల్లీ ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తా : కొల్కురి రాజశేఖర్



జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లీ ఆలయ నిర్మాణానికి తన పూర్తి సహకారం అందిస్తానని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కురి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.నూతనంగా ఆలయం నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల లింగం,తోట నర్సింగ్ రావు,జిన్నారం రాము,నిఖిల్,వినేష్,వెంకటేష్,నర్సింహ,నర్సింగ్ రావు, ఏర్పుల నర్సింలు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కండ్ల అద్దాల పంపిణీ



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 12: శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లో ఇటీవల కంటి పరీక్షలు చేయించిన వారిలో అవసరమైన 153 మందికి ఈరోజు పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కుమారుడు, శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టడం జరిగింది. కళ్ళజోళ్ళ పంపిణీ అనంతరం ముకుల్ మాట్లాడుతూ.. సమాజ సేవతోనే సంతృప్తి వస్తుందని, మా నాన్నగారు చెప్పిన బాటలోనే పేద ప్రజలకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నానని, మా నాన్నగారు స్థాపించిన శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇటీవల మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో అవసరమైన వారికి ఈరోజు కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టామని, కళ్ళ ఆపరేషన్ అవసరమైన వారికి కూడా ఇటీవల కొంతమందికి ఆపరేషన్ చేయించామని, మిగతా వారికి కూడా ఆపరేషన్ అవసరమైతే చేపించడానికి సిద్ధంగా ఉన్నామని, మా శ్రీగణేష్ ఫౌండేషన్ కు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్ ,గుడ్డు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో పేదలకు ఆహార పంపిణీ


గుంజి సంతోష్ కుమార్ వద్దేరాజ్ ను అభినందించిన పలువురు నేతలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయంన్యూస్), జులై 12: యువ న్యాయవాది, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మరియు టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుంజి సంతోష్ కుమార్ వద్దేరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని, వారి అనుచరులతో కలిసి, గాంధీ ఆసుపత్రిలో పేద రోగులకు, పేద ప్రజలకు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక సేవ పట్ల నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంపై పలువురు ప్రశంసలు కురిపించారు. బోయిన్ పల్లి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదివి విద్యార్థి నాయకత్వంలో రాణించిన ఆయన స్వాతహగ పేద కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తి సంతోష్ కుమార్ వద్దేరాజ్. ఇటువంటి యువ న్యాయవాదులు సమాజానికి, న్యాయస్థానాలకు ఎంతో అవసరమని న్యాయవృత్తిలో ఉంటూనే సమాజ సేవకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆయన చేస్తున్న కృషి ఇతర యువ న్యాయవాదులకు ఆదర్శప్రాయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. గుంజి సంతోష్ కుమార్ వద్దేరాజ్ గతంలో కూడా పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. న్యాయ సహాయం అవసరమైన వారికి అండగా నిలవడమే కాకుండా, సమాజంలో పేదలకు సహాయం అందించడంలో ముందుంటున్నారు. ఇటువంటి యువ న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించడం శుభపరిణామం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# ఈర్ల రాజు ముదిరాజ్ ని కలిసి వినతి పత్రం అందజేసిన పటేల్ గూడా సిద్ధార్థ కాలనీ నాయకులు



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండలం పటేల్ గూడా సిద్ధార్థ కాలనీ సొసైటీ సభ్యులు నాయకులు అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ని కలిసి కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది. మా కాలనీ సమస్యలను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దృష్టికి ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సిద్ధార్థ కాలనీలో ఉన్నటువంటి రోడ్ల సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తీర్చే విధంగా మీరు సహకరించాలని ఈర్ల రాజు ముదిరాజ్ ని కాలనీ నాయకులు కోరారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంత కాలనీల సమస్యలపై ఎంపి ఎంఎల్సి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని అన్నారు. వారు కూడా ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు కొన్ని సమస్యలు తీర్చడం జరిగిందని అన్నారు. ఇకముందు కూడా వారి సహాయ సహకారాలు ఈ ప్రాంత ప్రజల పైన ఉంటాయని అన్నారు. అంతే కాకుండా మీరు చెప్పిన ఈ యొక్క రోడ్ల సమస్యను ఈ ప్రాంత ప్రజలకు ఉన్నటువంటి సమస్యలను అతి తొందరలో ఎంపీ రఘునందన్ రావు సహకారంతో ఎమ్మెల్సీ అంజి రెడ్డి సహకారంతో చేయించే బాధ్యత మేము తీసుకుంటామని అని అన్నారు. నేను గతంలోనూ కూడా సిద్ధార్థ కాలనీలో ప్రణీత్ ప్రణవ్ హోమ్స్ కాలనీలో నందన ఓమ్స్ కాలనీలో సొసైటీ అధ్యక్షుల సూచనల మేరకు మా సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడు వున్న కాలనిల నాయకులు మన ప్రాంత ప్రజలకు పనిచేసే నాయకులను గుర్తించి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు. ఎందుకు ఈ విషయం చెబుతున్నాను అంటే అందరికీ తెలుసు ఈ ప్రాంతంలో ఎలాంటి రాజకీయ పరిస్థితులు ఉంటాయో కాబట్టి ధర్మం పట్ల దేశం పట్ల ప్రజల పట్ల ముందుండి నడుస్తారో అలాంటి నాయకులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి నాయకులను గుర్తించి గెలిపించుకోగలరని ఈ ప్రాంత ప్రజలను కోరుచున్నాను.. ముఖ్యంగా ఈ ప్రాంతంలో దేశం కొరకు హిందూ ధర్మం కోసం ధర్మ రక్షణ కొరకై ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తనే ముందుండి కొట్లాడుతాడని అన్నాడు మేము మన ప్రాంతంలో హిందూ సనాతన ధర్మం కొరకై మేము ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో పోరాడుతూనే ఉన్నామని అన్నారు. దయచేసి ఇప్పుడైనా హిందువులందరూ ఏకమై ధర్మ రక్షణ కొరకు పాటుపడే నాయకులు గుర్తించాలని అన్నారు. ధర్మ రక్షణ కొరకై పోరాడే వారిని హిందూ ప్రజలు అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత మన హిందువుల పైన ఉందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగుల అంజి రెడ్డి. అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గం సభ్యులు మండల ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీధర్ రెడ్డి,కోశాధికారి రామకృష్ణారెడ్డి,మండల యువ మోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వీరాంజనేయులు, మరియు సిద్ధార్థ కాలనీ నాయకులు రామకృష్ణారెడ్డి, రాజేష్, షణ్ముఖ,భాస్కర్,నవీన్,శ్రీను, వినయ్, పాల్గొన్నారు.



# నిస్వార్థతకు నిదర్శనంగాం సేవకు మరో పేరు నేరుసు నాగమణి యాదవ్....





ఏలూరు, (శుభోదయం న్యూస్): పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నియోజకవర్గంలోని ఏలూరు మండల కేంద్రానికి చెందిన నేరుసు నాగమణి యాదవ్ పుట్టిన రోజు ఇవాళ కానీ ఇది ఆమెకోసం మాత్రమే కాదని, ప్రజలు అంటున్నారు – "ఈ రోజు సేవా ధర్మానికి సమర్పితమైన జీవన పంథాని స్మరించుకునే రోజు." తన బాధ కన్నా పక్కింటి బాధ కీలకం అన్న తత్త్వవాది ఆమె.. పేదల కన్నీళ్లకు తుడిచిన చేతులు, బాధితులకు భరోసా కలిగించిన గళం, వృద్ధుల పింఛన్ ఆగిపోయినప్పుడు స్పందించిన తొలి స్వరం, విద్యార్థులు చదువులు ఆపినప్పుడు ధైర్యం ఇచ్చిన ఆపద్బాంధవురాలు ఆమె. ప్రతి బాధితుని మాటకు స్పందించిన మనిషి ఆమె అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీసిన శక్తి ఆమె గొంతు ఆమె మాట విన్నవెంటనే స్పందించిన అధికారులు కోకొల్లలు. వారు ఎందుకు స్పందించారంటే? ఆమె గొంతులో నిస్వార్థత ఉంది, మాటల్లో నిబద్ధత ఉంది, హక్కుల కోసం పోరాడే ధైర్యం ఉంది. ఆమె దగ్గర లక్షలు ఉండకపోవచ్చు కానీ లక్షల మందికి ధైర్యం ఇచ్చే గళం మాత్రం ఉంది. అందుకే ప్రజలు నేరుసు నాగమణి పేరు చెబితే ఆమె మాట్లాడితే ఉపశమనం కలుగుతుంది", "ఆమె నడిస్తే అధికారుల తలలు వంపుతాయి", "ఆమె మానవతా పంథా ప్రేరణగా నిలుస్తుంది" అని నిబద్ధతతో చెబుతున్నారు. వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకి, విద్యార్థులకు ఆమె ఆశ్రయం ఒక ఆశాజ్యోతి. ఒక అనాధ బిడ్డ ఎదుట నిలబడి ఆమెను "అమ్మా" అని పిలిచినప్పుడు, ఆమె చూపే ఆప్యాయత విన్నవెంటనే తల్లితనం వెదజల్లినట్టే. విద్యార్థి ఫీజు కట్టలేక ఏడుస్తే, ఆమె మాటల్లో భరోసా కనపడుతుంది. ఆమె ఉండే ప్రదేశమే ప్రజల కోసం న్యాయం జరుగే వేదికగా మారింది. ఇది సాంప్రదాయ జన్మదిన వేడుక కాదు ఇది సేవా స్ఫూర్తికి నూతన ఆరంభం. ఆమె జీవితం ఒక పాఠం. ఆమె చూపిన మార్గం ఓ ఉద్యమానికి శక్తి. ఆమె మాటలు మందులా పనిచేస్తాయి. ఎంత మంది బాధితులకు ఆమె ఇచ్చిన మాట వారి జీవితాన్ని మార్చేసింది. తన అవసరాలు తక్కువ కానీ చుట్టూ ఉన్నవారికి చేయూత ఇవ్వడం తప్పనిసరి అన్న ఆత్మ నిశ్చయంతో జీవించిన నిస్వార్థదాత.. అలాంటి జీవితాన్ని పంచుకునే వ్యక్తులకు జన్మదినం అంటే ఒక వెలుగు వెలిగే రోజు. ఎందుకంటే ఆరోజు ఆమె పుట్టలేదు కేవలం ఒక ఆశ వెలిగింది ఒక మార్గం ప్రారంభమైంది.. అధికారుల హృదయాలను మెత్తబెట్టిన ఓ మహిళా యోధురాలి గళం పేదల కష్టాలను నిష్కలుషంగా పంచుకున్న మానవతా గాథ... నిస్వార్థంగా సేవ చేయడం అంటే ఏమిటో తన జీవితంలో చూపించిందామె. బాధల్ని చూసి కన్నీరు పెట్టినవాళ్లు ఎంతోమంది ఉన్నారు, కానీ ఆ బాధకి పరిష్కారం చూపిన వారు చాలా తక్కువ... అలాంటి అరుదైన వారిలో ఆమె ఒకరు. ఆమె పుట్టిన రోజు అంటే ప్రజల పండుగ. ఎందుకంటే ఆ రోజు వాళ్లకు ఒక గొంతు దొరికింది. ఒక అండ దొరికింది. ఒక బలమైన మిత్రురాలు దొరికింది. ఆమెకు జన్మదినం అంటే ప్రజల అవసరాలు గుర్తుచేసుకునే శుభదినం.ఆమె ఆశయాలన్నీ నెరవేరాలి సేవలో ప్రతిఒక్క అడుగూ చరిత్రగా నిలవాలి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు నేరుసు నాగమణి యాదవ్ కి మీ సేవల పంథా ఎన్నో మందికి మార్గదర్శిగా నిలవాలి మీ జీవితం ఎందరికో వెలుగుగా మారాలని కోరుకుందాం





# ఐసిటిఎసిఎస్ -2025 అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహణ

2nd International Conference on Technological Advancements and Challenges for Society (ICTACS-2025)

online mode on 12th July 2025, in collaboration with Samsams Publications









హైదరాబాద్, శుభోదయం న్యూస్: సాంకేతిక పురోగతులు మరియు సమాజానికి సవాళ్లు అనే థీమ్‌తో నిర్వహించబడిన 2వ అంతర్జాతీయ సదస్సు ఐసిటిఎసిఎస్-2025 జూలై 12, 2025న సంసంస్ పబ్లికేషన్స్ సహకారంతో ఆన్‌లైన్ విధానంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అనేక సామాజిక సమస్యల పరిష్కారాలకు సంబంధించి తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సదస్సుకు మొత్తం 80 పేపర్లు అందగా, వాటిలో 65 పేపర్లు చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాదు కు చెందిన ఎమ్ సి ఎ విభాగం విద్యార్థులచే సమర్పించబడ్డాయి. సమీక్షా ప్రక్రియ అనంతరం 25 పేపర్లు ప్రచురణకు ఎంపికయ్యాయి, ఇది విద్యార్థుల పరిశోధన నాణ్యతను సూచిస్తోంది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ పత్రాలను సమర్థవంతంగా సమర్పించారు. ఈ కార్యక్రమానికి చెన్నైలోని తమిళనాడు సెంట్రల్ యూనివర్శిటీకు చెందిన డా. బి. ప్రేమయుడు గారు ముఖ్య అతిథిగా మరియు కీలక అతిథిగా హాజరైయ్యారు. తన ప్రసంగంలో ఆయన కృత్రిమ మేధస్సు మరియు న్యూరల్ నెట్‌వర్క్ల ప్రాముఖ్యతను వివరిస్తూ, అనేక వాస్తవ ఉదాహరణలతో ఆవశ్యకతను వివరించారు. మరో కీలక అతిథిగా చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్ కు చెందిన డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్ గారు పాల్గొని డ్రోన్ల మరియు రోబోటిక్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను వివరించారు.

### ఉత్తమ పత్రం అవార్డులు

సదస్సు నిర్వాహకులు ఉత్తమ పత్రాల ఎంపికను ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులకు రూ.1000/- నగదు బహుమతి మరియు ఉత్తమ పత్రం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలు: ఆదేపు అజయ్ మరియు అయ్యవరిపల్లి షేక్ యాస్మీన్ – ఎమ్ సి ఎ 2వ సెమిస్టర్ విభాగం, సి బి ఐ టి , హైదరాబాదు సుమ గురులింగయ్య చరంటిమఠ్ మరియు హినా డోబరియా – ఈ ఈ ఈ విభాగం, ప్రౌఢదేవరాయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హొసపేటె, కర్ణాటక డా. కిరణ్ మరియు డా. పల్లవి పటేల్ – సైన్స్ హ్యూమానిటీస్ విభాగం, గ్లోబల్ యూనివర్సిటీ శ్రీ కట్టుపల్లి సుధాకర్ గారు, ఐసిటిఎసిఎస్%-2025 జనరల్ చైర్ మాట్లాడుతూ, ఇలాంటి సదస్సులు విద్యార్థులు మరియు అధ్యాపకులలో పరిశోధనా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఈ తరహా సదస్సులను నిర్వహించాలని ఆకాంక్షించారు. సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన డా. కె. కరుణానిధి గారు, ప్రొఫెసర్, డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ, శ్రీకాకుళం మరియు ఇతర సిబ్బందికి శ్రీ సుధాకర్ గారు కృతజ్ఞతలు తెలిపారు.

# దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

-కలెక్టర్ హనుమంతరావు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్న వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా వచ్చి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు కూడా భూభారతి ద్వారా అన్యాయం జరగకూడదని అలా జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి దశరథ తో పాటు కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలం, బాగిర్తిపేట, గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల సహకారంతో మండలంలోని బాగిర్తిపేట మున్నూరు కాపు కులానికి చెందిన తండ్రి కొడుకులు సూర లింగయ్య అతని కుమారుడు సుర రాజయ్య కేవలం ఒక వారం వ్యవధిలో అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబ సభ్యులు కౌటం రవి పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, గండు రమేష్ పటేల్,అనంతుల సంపత్ పటేల్, సంకటి రవి పటేల్, కోసరి రాజు పటేల్, చల్ల సతీష్ పటేల్ మరియు బాగిర్తిపేట గ్రామ మున్నూరు కాపు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవ సమస్త ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున అనారోగ్యంతో బాధపడుతున్న ఏల్చూరి సత్యనారాయణ కు 5000/-,నల్లబోతుల లక్ష్మీ ప్రణవి మొదటి ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన అమ్మాయి కి కాలేజీ వెళ్ళుటకు దూరాబారం అయినందున సంస్థ స్పందించి సైకిల్ కొనుటకు 5000/- అందించడం జరిగింది. సైకిల్ కొని నేడు కాలేజీ కి పోవుచున్నది. అదేవిధంగా ఇంజనీరింగ్ చదువుకొరకు ఇబ్బంది పడుతున్న %జూఎ% పల్లి విద్యార్థిని పాలూరి రమ్య కు సంస్థ తరపున 5000/- మరియు దాతల సహకారంతో 14,500/- అందించడం జరిగింది. మోట్రావులపాడు గ్రామానికి చెంది అనారోగ్యం తో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న శ్రీరామ్. మధుసూదన్ కు వైద్య చికిత్స కు 5000/- సంస్థ తరపున అందించడం జరిగింది. పై కార్యక్రమంలో మానవతా చైర్మన్ కే.రామిరెడ్డి, అధ్యక్షులు ఎం.ముసలయ్య, బాబూరావు,టి. రమేష్, వి.వెంకటేశ్వరరెడ్డి, టి వెంకటేశ్వరరావు,పి. తిరుపతి రెడ్డి, ఎస్ కే నాయబ్ రసూల్, అంజయ్య,పి.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలకు బియ్యం నిత్యవసర వస్తువులు వితరణ...




ఒంగోలు, శుభోదయం న్యూస్: ఒంగోలు కర్నూల్ రోడ్ లోని రావి అంజయ్య బజార్ నందు గుడ్ న్యూస్ మినిస్ట్రీ వారి అంధుల పాఠశాల నందు మానవత సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో దొడ్లా వెంకట సాయి శ్రీ జోష్ణిక పుట్టినరోజు సందర్భంగా పాప తల్లిదండ్రులు అంకారావు సౌజన్య దంపతుల ఆర్థిక సహకారంతో అంధుల పాఠశాలకు బియ్యం కందిపప్పు నూనె తదితర వస్తువులతో కాస్మోటిక్స్ మరియు స్వీట్లు పండ్లు కాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ అంధులైన విద్యార్థులు చదువులో బాగా రాణిస్తున్నారు అని వీరి చదువుకు దాతలు అండగా నిలవాలని కోరారు. విద్యార్థులకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందించి మానవత్వం చాటిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు స్వర్ణ మోహన్ రావు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండో సోల్ కంపెనీ, బాధ్యత కరేడ్ గ్రామ ప్రజలకు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ మద్దతు తెలియజేసిన..... రాష్ట్ర కో-ఆర్డినేటర్ బక్క పరంజ్యోతి



ఒంగోలు, శుభోదయం న్యూస్: పచ్చని పైరులతో కొబ్బరి నీళ్ల వంటి భూగర్భ జలాలతో కరువు కాలంలో కూడా వరి పండే పొలాలతో ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన మామిడి తోటలతో ప్రశాంతంగా బతుకుతున్న ప్రజలపై అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు



ప్రారంభమైందని కరేడు గ్రామ ప్రజలకు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆ గ్రామాల్లో పర్యటించి మద్దతు తెలియజేసిన ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బక్కా పరంజ్యోతి తెలిపారు..ఈ కార్యక్రమంలో 139 బీ.సి కులాల చైర్మన్ మిరియం.శ్రీనివాస్ రావు, ఎఐ బి ఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ, ఎఐ బి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి వెంకటస్వామి,ఏపీ గిరిజన సమన్వయ కమిటీ కన్వీనర్ పేరం సత్యం, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ నోముల రామిరెడ్డి స్ఫూర్తితో పోరాటాలు నిర్మిద్దాం

### -మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మిద్దామని ఆయన ఆశయాలని సాధించడమే ఆయనకిచ్చే ఘననివాళని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు.శనివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామిరెడ్డి 19 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినప్పటికీ నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి,పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ కులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి అప్పటి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు, సిపిఎం పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారని పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నాయకత్వమంలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు,పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి,గోకారం గ్రామాల్లో సిపిఎం ఉద్యమ విస్తరణ కోసం అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని అన్నారు.వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు బద్దంసంజీవరెడ్డి,ఉండ్రాటి



సత్యనారాయణ, టిఆర్ఎస్ మండల నాయకులు వరికుప్పల మల్లేశం,సిపిఎం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ ఎలకలపల్లి నరసింహ, రామిరెడ్డి కుమారుడు సిపిఎం నాయకులు నోముల జంగారెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,బండి రాములు,నోముల జంగారెడ్డి, మాధవరెడ్డి,కుంట్ల గంగిరెడ్డి,కొలను రామిరెడ్డి,జక్కుల వెంకటేశం,బొడ్డు కృష్ణ, రామిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దృశ్యం సినిమా చూసి అల్లుడు పథకం.. అత్త హత్య..!!

సిద్దిపేట, శుభోదయం న్యూస్: దృశ్యం సినిమాలో మాదిరి నేరం చేసి తప్పించుకోవాలని నిర్ణయించుకున్న అల్లుడు ఒక మాస్టర్ ప్లాన్ వేసి వికలాంగురాలులైన సొంత అత్తను హత్య చేయించాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో చోటు చేసుకుంది. పోలీస్ కమిషనర్ డా. అనురాధ తెలిపిన వివరాల ప్రకారం... తొగుట మండలం పెద్ద మాసం పల్లి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేష్ పౌల్ట్రీ ఫారం పెట్టి వ్యవసాయం చేయగా రూ.22 లక్షల వరకు నష్టం వచ్చింది. ఎలాగైనా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న తాళ్ల వెంకటేష్ సొంత అత్తమ్మను చంపి రోడ్డు ప్రమాదంలో మరణించిందని నమ్మించి ఇన్సూరెన్స్ డబ్బులు కాజేయాలని పథకం పన్నాడు. ఈ మేరకు కేసీఆర్ నగర్ లో నివాసం ఉంటున్న స్వంత అత్తమ్మ తాటికొండ రామవ్వ పేరిట పోస్ట్ ఆఫీస్ లో రూ.15 లక్షల ఇన్సూరెన్స్, ఎస్ బీఐ బ్యాంకులో రూ.40 లక్షల యాక్సిడెంట్ పాలసీ చేయించాడు. ఈ విషయం స్నేహితుడు తాళ్ల కరుణాకర్ కు చెప్పాడు. ఈ విషయంలో సహాయం చేస్తే తనకు అప్పు ఉన్న రూ.1 లక్ష 30 వేలు ఇవ్వనవసరం లేదని, ఇన్సూరెన్స్ డబ్బులు సమానంగా పంచుకుందాం అని చెప్పగా కరుణాకర్ ఒప్పుకున్నాడు. అదే విధంగా కరుణాకర్ తండ్రికి మాయ మాటలు చెప్పి తండ్రి పేరిట ఉన్న 28 గుంట భూమిని సైతం రైతు బీమా డబ్బుల కోసం రామవ్వ పేరిట చేపించాడు. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదీన



తాటికొండ రామవ్వను పెద్దమాసన్ పల్లికి తీసుకొస్తున్నట్లు వెంకటేష్ వాట్సాప్ కాల్ ద్వారా కరుణాకర్ కు సమాచారం ఇచ్చాడు. పథకం ప్రకారం వెహికల్ అద్దెకు తీసుకొని తుక్కాపూర్ వద్ద వేచి ఉండాలని సూచించాడు. థార్ వాహనం అద్దెకు తీసుకొని వేచి ఉన్న కరుణాకర్ కు తాళ్ల వెంకటేష్ వాట్సాప్ కాల్ చేసి అత్తమ్మను భూమి వద్ద రోడ్డు పైన కూర్చోబెట్టి పొలంలోకి వెళ్లినట్లు చెప్పి వాహనం తో గుద్ది చంపేయాలని సూచించాడు. కరుణాకర్ థార్ వెహికల్ వేగంగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు పక్కన కూర్చున్న రామవ్వను గుద్ది వెళ్లిపోయాడు. తదనంతరం కరుణాకర్ సమాచారం వెంకటేష్ కు అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటేష్ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తన అత్తమ్మ చనిపోయిందని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన తొగుట పోలీసులు దర్యాప్తు లో భాగంగా కూపి లాగగా డబ్బుల కోసమే అత్త హత్యకు పథకం పన్నినట్లు తాళ్ల వెంకటేష్ ఒప్పుకున్నట్లు సీపీ అనురాధ తెలిపారు. కేసు ఛేదించిన తొగుట సీఐ లతీఫ్, ఎస్ ఐ రవికాంత్ రావు ను సీపీ అభినందించి రివార్డు అందజేశారు.

## జగన్మాతకు నృత్య కళార్చన

విజయవాడ, శుభోదయం న్యూస్: సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శనివారం సాయంత్రం 6.30 నుండి కూచిపూడి నృత్యప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. రాజమండ్రి కు చెందిన శ్రీ లలిత కళాప్రియ నృత్య నికేతన్ విద్యార్థులు భక్తి శ్రద్ధలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు. నాట్యచార్యిణి కె. నవ్య ఆధ్వర్యంలో విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలకు 20 మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి,ప్రసాదములు అందజేయడమైనది.

## ఆ వ్యక్తిని జనసేన నుండి తొలగిస్తున్నాం

### జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జనసేన పార్టీ నుండి సిపిఎం పార్టీలో చేరిన వారిలో ఒక వ్యక్తికి మాత్రమే జనసేన సభ్యత్వం ఉందని, మిగిలిన వారికి జనసేనతో సంబంధం లేదని జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము శనివారం తెలిపారు. శుక్రవారం తమ పార్టీ నుండి కొంతమంది సిపిఎం పార్టీ తీర్థం పుచ్చుకున్న దృష్ట్యా ఆయన ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నుండి వెళ్లిన సభ్యుడు జనసేన ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తున్నట్లు రాము తెలిపారు. ఇకనుండి జనసేనకు ఆ పార్టీకి ఎలాంటి సంబంధం ఉండదని రాము పేర్కొన్నారు. అదేవిధంగా శనివారం ఓ పత్రికలో ప్రచురించిన అక్షర దోషానికి చింతిస్తున్నామని రాము తెలిపారు.

## విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు: కేంద్రమంత్రి



ఆంధ్రప్రదేశ్, శుభోదయం న్యూస్ : అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబీ ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దన్నారు. 'ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దాం' అని మంత్రి అన్నారు.

## తప్పు చేస్తుంటే ప్రభుత్వానికి సహకరించాలా?: శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ, శుభోదయం న్యూస్: ప్రభుత్వానికి సహకరించాలని అంటున్నారని.. తప్పు చేస్తుంటే కూడా సహకరించాలా? అని బి ఆర్ ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై బి ఆర్ ఎస్ నేతలకు అవగాహన లేదంటున్న కాంగ్రెస్ నేతలు.. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్సు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. తాము మొదటి నుంచి ఎలాంటి చిక్కులు లేకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కేశవరావు ఏం మాట్లాడారో ఎవరికీ అర్థం కాలేదన్నారు.

## త్వరలో కొత్త పార్టీ పెడుతాం: తీన్మార్ మల్లన్న



తెలంగాణ, శుభోదయం న్యూస్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తాజాగా సంచలన ప్రకటన చేశారు. త్వరలో సొంత పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అగ్రవర్ణల పార్టీలు బీసీలకు ఎప్పటికీ కిరాయి ఇండ్లేనని, అందుకే తమ కోసం అతి త్వరలోనే కొత్త పార్టీ పెట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓ గుర్తు ఉన్నట్లు త్వరలోనే బీసీలకు కూడా ఓ గుర్తు రాబోతుందని, అప్పుడు బీసీ ఓట్లు బీసీలకేనని పేర్కొన్నారు.

## కేసీఆర్‌కు పేరు వస్తుందనే కాళేశ్వరం నీళ్లు ఆపుతున్నరు: హరీశ్



తెలంగాణ, శుభోదయం న్యూస్ : కాళేశ్వరం పంపులు ఆన్ చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని ఓర్వలేక రేవంత్ నీళ్లు ఆపుతున్నాడని బి ఆర్ ఎస్ నేత హరీశ్ ఆరోపించారు. 'కృష్ణా నదిలోకి నీళ్లొచ్చి 36 రోజులైనా కల్వకుర్తి మోటార్లు స్టార్ట్ చేయలేదు. మేము ప్రశ్నిస్తే మోటార్లు ఆన్ చేశారు. కెసిఆర్ మీద, నా మీద కోపం ఉంటే మా మీద కేసులు వెయ్యి. మేడిగడ్డ కుంగిన 2 పిల్లర్లు రిపేర్ చేస్తే 6 నెలల్లో అంతా మంచిగా అవుతుంది. కళ్ల ముందు నీళ్లు పోతున్నాయి కానీ రైతులకు నీళ్లు ఇవ్వట్లేదు' అని విమర్శించారు.

## నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై ఉత్తమ్ సమీక్ష




హైదరాబాద్, శుభోదయం న్యూస్: తెలంగాణలో చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, సహాయ-పునరావాస ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సెక్రటేరియట్ లో నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి, సీతారామసాగర్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కీలక సూచనలు చేశారు. పనులు వేగవంతంగా కొనసాగాలని చెప్పారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నల్గొండ, శుభోదయం న్యూస్: పేదల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా తిప్పర్తి, మాడుగులపల్లి, నల్గొండ పట్టణాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ ఘనత తమ ప్రభుత్వానిదేనని, పేదలకు సేవ చేయడం తమ అదృష్టమన్నారు.

## హైదరాబాద్‌లో చిరుతపులుల సంచారం



హైదరాబాద్, శుభోదయం న్యూస్: భాగ్యనగర వాసులకు అలర్ట్. హైదరాబాద్‌లో చిరుత పులులు సంచరిస్తున్నాయి. దీనిపై ప్రజలను అప్రమత్తం చేస్తూ డిఫెన్స్ లేబొరేటరీస్ స్కూల్ ప్రకటన విడుదల చేసింది. బాలాపూర్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్సీఐ) ప్రాంగణంలో రెండు చిరుతపులుల సంచరిస్తున్నట్లు సమాచారం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్సీఐ హెచ్చరించింది. ఈ ప్రాంతంలో ఉండే వారు వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

# నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని కలిసి పలు విషయాలను చర్చించిన.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు, శుభోదయం న్యూస్: ఇటీవల తెలుగుదేశం పార్టీ గుండాల దాడిలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇల్లు విధ్వంశానికి గురవడంతో.. నెల్లూరు కొండాయపాలెం గేట్ సెంటర్ లో ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో.. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని.. వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..కలిసి పలు విషయాలు చర్చించారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి జరిగి.. 5 రోజులు కావస్తున్న.. జిల్లా పోలీసు యంత్రాంగానికి వైఎస్ఆర్సిపి ఫిర్యాదు చేసినప్పటికీ.. కేసు నమోదు చేయకపోవడం.. ఎలాంటి విచారణ చేపట్టకపోవడంపై.. పోలీసు వ్యవస్థ పనితీరును.. ప్రజలు గమనిస్తున్నారని వైఎస్ఆర్సిపి సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పాలన అమలు చేస్తూ.. వైయస్సార్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయించడం.. వారిపై దాడులకు తెగబడడం..వారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడడం.. చేస్తూ... పైశాచిక.. ఆనందం పొందుతుందన్నారు. నెల్లూరులో టిడిపికి ఒక న్యాయం.. వైఎస్ఆర్ సీపీకి మరో న్యాయాన్ని.. అమలు చేస్తు..అధికారులు విభజించి పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణమే తెలుగుదేశం కూటమి ప్రభుత్వ లక్ష్యం

తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్



పెనమలూరు నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కంకిపాడు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ తో, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో పాటుగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన రాజేంద్రప్రసాద్... ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో పేదరికం లేని



సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పనిచేస్తున్నారని, అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గత జగన్మోహనరెడ్డి ప్రభుత్వం కొంత మందికే సంక్షేమ పథకాలు ఇచ్చిందని పథకాలు అందని పేదవారు ప్రశ్నిస్తే వారిని పోలీసులతో కొట్టించి జైళ్లలో వేసేవారని కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వెళ్ళి అందిస్తున్నారని ఒకవేళ అందనివారు ఉంటే ఏ కారణం చేత అందలేదో విచారణ చేసి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించి ఉన్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, కడవకల్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అను ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మిత్రుల సమావేశం




గుంటూరు, శుభోదయం న్యూస్: జులై 13వ తేదీ ఆదివారం గుంటూరులోని అమరావతి రోడ్డులో ఆలా హాస్పిటల్ పక్కన ఉన్నటు వంటి తన్విక ఫంక్షన్ హాల్లో జరుగు సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి అనేక మంది సోషల్ మీడియా మిత్రులు కలుసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం అను ఫ్రెండ్స్ గ్రూప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పట్టణ పశ్చిమనియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమతి గల్లా మాధవి మా ఆహ్వానాన్ని మన్నించి ఆ రోజు హాజరవుతారు. అని గ్రూపు నిర్వాహకురాలు శ్రీమతి అను వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తిగల వారు ముందుగా ఈ నెంబర్ నీ సంప్రదించండి 7013654273

## కదిలించే కథనాలను రాసే కలం..

కన్నీటి చుక్కలను రాల్చుతూ ఒరిగిపోయింది

కుటుంబం దిక్కులేనిది అయింది




కానూరు, (శుభోదయం న్యూస్): సీనియర్ పాత్రికేయులు వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కానూరులో నివాసం ఉంటున్న కొడుకు ఇంటికి వచ్చి కానూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వద్ద జరిగిన యాక్సిడెంట్లో మరణించిన తాడేపల్లిగూడెంకు చెందిన సీనియర్ పాత్రికేయులు వెంకటరమణ. ఈనాడు పత్రిక స్థాపించిన తొలినాళ్లలోనే పాత్రికేయునిగా ఈనాడులో పనిచేసిన వెంకటరమణ. వెంకటరమణ మృతదేహానికి ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం దగ్గరుండి లాంఛనాలు పూర్తి చేయించిన పెనమలూరు నియోజకవర్గ పాత్రికేయుల సంఘం నాయకులు రాయపూడి రాము. వెంకటరమణ మరణానికి సంతాపం తెలిపిన పెనమలూరు నియోజకవర్గ పాత్రికేయుల సంక్షేమ సంఘం నాయకులు రాజా రాము దేవరపల్లి అజయ్, సీనియర్ పాత్రికేయులు రఘురాం, తదితర పాత్రికేయులు రోడ్డు ప్రమాదంలో మరణించిన పాత్రికేయుడి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు కోరుతున్నారు.

# పెరుగుతున్న షార్ట్-ఫామ్ వీడియోల వ్యసనం

## 'స్వ'యంకృతం

### జూదం, మాదకద్రవ్య వినియోగంతో సమానమే

### ఆర్థిక నష్టాన్ని కూడా పట్టించుకోని మానసిక స్థితి.. క్రమంగా మెదడు కూడా 'దారి తప్పే' ప్రమాదం




రీల్స్, షార్ట్స్ చూడందే పొద్దు గడవని రోజులు వచ్చేశాయి. ఎక్కడ చూడండి, ఎవరిని చూడండి, ఎప్పుడు చూడండి.. వీటిలోనే లీనమైపోయి కనిపిస్తుంటారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలకు అతుక్కుపోతున్నారు. ఒకసారి ఈ రీల్స్ లేదా షార్ట్స్ ప్రపంచంలోకి వెళ్లామంటే.. వరుసపెట్టి ఎన్ని చూస్తామో మనకే తెలీదు. ఈ షార్ట్ వీడియోలు మనల్ని ఎందుకు ఇంతలా కట్టిపడేస్తున్నాయి? ఎందుకంటే అవి మనల్ని నవ్విస్తాయి. కవ్విస్తాయి. కబుర్లు చెబుతాయి. చాలావాటిలో మన చుట్టుపక్కల వాళ్లే కనిపిస్తారు. అన్నిటినీ మించి – సెకన్లలో, నిమిషాల్లో కొద్దిపాటి నిడివితో ముగుస్తాయి. ఒకప్పుడు కాలక్షేపంతో మొదలైన ఈ వీక్షణ ఇప్పుడు ఓ వ్యసనంలా మారింది. స్వ.. షార్ట్ వీడియోల వ్యసనం (ఎస్‌వీఏ) అని పిలిచే ఈ వ్యసనం వల్ల మన మెదడు పనితీరే మారిపోయే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం ఒకటి బాంబును పేల్చింది. రీల్స్, షార్ట్స్, వగైరాలను చూసే అలవాటు కనుక మితిమీరితే మెదడులోని 'రీవైరింగ్' ప్రక్రియ గతి తప్పి మనిషి మనస్తత్వంలో ప్రతికూల మార్పులు సంభవించే అవకాశం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. సుప్రసిద్ధ సైన్స్ జర్నల్ 'న్యూరోఇమేజ్'లో వచ్చిన ఈ పరిశోధనా వ్యాసం ప్రధానంగా షార్ట్–ఫామ్ వీడియోల వ్యసనం (ఎస్‌వీఏ – స్వ) వల్ల ప్రవర్తనల్లోని పెను మార్పుల గురించి చర్చించింది. 'స్వ' మెదడు కార్యకలాపాలను తారుమారు చేయగలదని, వాటికి అలవాటు పడిన వారిని మరింత ఉద్వేగభరితంగా, ఆర్థిక నష్టాలను సైతం పట్టించుకోనంతగా మొద్దుబారేలా చేస్తుందని ఈ కొత్త బ్రెయిన్ ఇమేజింగ్ అధ్యయనం వెల్లడించింది. అంతేకాదు, ఇలాంటివారు తొందర పడి తక్షణ నిర్ణయాలు తీసుకుంటారని, ఆ నిర్ణయ దుష్ఫలితాల పట్ల కూడా అవసరమైన స్పందన చూపించరని పేర్కొంది. తద్వారా వ్యక్తిగతంగా, వృత్తిలోనూ వారి అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపింది.

### మెదడు దారి తప్పుతోంది..

'స్వ' అన్నది జూదం, మాదకద్రవ్య వినియోగం వంటి వ్యసనాల కంటే తక్కువేమీ కాదని తెలిపింది. ఈ రెండు రకాలైన వ్యసనాల్లోనూ వ్యక్తులు దీర్ఘకాలిక పరిణామాలను విస్మరించి, తక్షణ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తారని అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా – నిర్ణయాలు తీసుకోవటానికి, నియమాలను పాటించటానికి కారణమయ్యే మెదడులోని ప్రదేశాలు తమ తీరు మార్చుకుని దారి తప్పుతున్నట్లు అధ్యయనం కనిపెట్టింది.

### టబావుల్లాంటివి

షార్ట్–ఫామ్ వీడియోలు ఊటబావుల వంటివి. స్క్రోలింగ్ చేయటానికి ఓపిక ఉండాలే కానీ వాటిల్లో అంతులేని కంటెంట్ ఉంటుంది. ఆ కంటెంట్ కూడా మనకు నచ్చేలా, మనకు సంబంధించిన విషయమని అనిపించేలా ఉంటుంది. వాటి వల్ల తక్షణ మానసిక సంతృప్తి లభిస్తుంది. అదొక తీరని దాహం అవుతుంది. దీంతో మెదడు ఒత్తిడికి గురై, మెదడు 'రీవైరింగ్' పని తీరులో మార్పులు సంభవిస్తాయి. పర్యవసానంగా ప్రమాదాలను పసిగట్టే, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తగ్గుతుంది. 'చివరికి అది ఎంతవరకు దారి తీస్తుందంటే – బతుకు బండిని నడిపించే డబ్బు విషయాల్లో జరిగిన నష్టాన్ని కూడా పెద్దగా పట్టించుకోరు' అని అధ్యయనం తెలిపింది.

### మెదడు 'రీవైరింగ్' అంటే?

రీవైరింగ్‌నే మెదడు పునఃశిక్షణ, న్యూరోప్లాస్టిసిటీ అని కూడా అంటారు. మెదడు నిరంతరం, జీవితాంతం కొత్త నాడీ సంబంధాలను ఏర్పరచుకుంటూ ఉంటుంది. ఆ విధంగా తన పునర్వ్యవస్థీకరణ సామర్థ్యాన్ని వినియోగించుకుంటుంది. మనిషి తన అనుభవాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవటానికి, గాయాల నుంచి కోలుకోవటానికిబీ అలవాట్లను, ఆలోచనా విధానాలను మార్చుకోవటానికి అనుమతిస్తుంది. అయితే షార్ట్–ఫామ్ రీల్స్‌ను అదేపనిగా చూసే అలవాటు మెదడు ఇలా రీవైరింగ్ చేసుకోవటాన్ని నిరోధిస్తుందని తాజా అధ్యయనం చెబుతోంది.

### నిద్రలేమి... నిరాశ నిస్పృహలు

'స్వ'.. మొత్తం ప్రపంచ ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమించింది. తాజాగా అధ్యయనం జరిగిన చైనాలో వినియోగదారులు సగటున రోజుకు 151 నిమిషాలు ఈ వీడియోలనే చూస్తూ గడుపుతున్నారు. దాదాపు 95.5 శాతం మంది ఇంటర్నెట్ యూజర్లు వీటిలోనే నిమగ్నమై ఉంటున్నారు. ఈ తీవ్రత.. ఏకాగ్రత, నిద్ర, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిరాశా నిస్పృహలను దరిచేర్చే ప్రమాదం ఉందని చైనాలోని టియాంజిన్ నార్మల్ విశ్వవిద్యాలయం సైకాలజీ ప్రొఫెసర్, అధ్యయన కర్త కియాంగ్ వాంగ్ అంటున్నారు.

### ఎందుకు స్పందించడం లేదు?

ముఖ్యంగా, 'స్వ' ఉన్నవారిలో ఆర్థిక నష్టాల పట్ల పట్టింపు ఎందుకు ఉండటం లేదో కనుగొనాలని పరిశోధనా బృందం ప్రయత్నించింది. లాభాల కంటే నష్టాలకు ఎక్కువగా స్పందించే ధోరణిని.. నిర్ణయం తీసుకోవడంలో ముందు జాగ్రత్త లక్షణంగా పరిగణిస్తారు. ఈ లక్షణం ప్రమాదకర ప్రవర్తనను నివారించడానికి సహాయపడుతుంది. జూదం, మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలైన వారు తమ ఆర్థిక నష్టాల పట్ల కాస్తయినా స్పందనను చూపుతుండగా, షార్ట్–ఫామ్ వీడియో వ్యసనంలో ఇందుకు భిన్నంగా ఉండటానికి కారణాన్ని మాత్రం అధ్యయం కచ్చితంగా తేల్చలేకపోయింది. దానిని కనిపెట్టటానికి వారు ఈ రెండు రకాల వ్యసనాల కంప్యూటేషనల్ మోడలింగ్ (డీడీఎం), న్యూరోఇమేజింగ్ (ఎఫ్ఎంఆర్ఐ)లను ఆశ్రయించారు. కారణాల కోసం అన్వేషిస్తున్నారు.

### యువతపై తీవ్ర ప్రభావం

ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఇండియన్ సైకాలజీ గతంలో నిర్వహించిన అధ్యయనంలో యుక్త, మధ్య వయస్కుల్లో.. షార్ట్స్, రీల్స్ చూడటం వల్ల ఒక పని మీద ధ్యాస, శ్రద్ధ ఉండకపోవడం గమనించారు. ముఖ్యంగా రకరకాల అంశాలకు సంబంధించిన చాలా స్వల్ప వ్యవధి వీడియోలు మార్చి మార్చి చూడటం వల్ల... యువత ఒక సమయంలో ఒకే పనిమీద పూర్తి శ్రద్ధ పెట్టలేకపోతున్నారని తేలింది. దేశంలోని నెట్ వినియోగదారుల్లో 80 శాతానికిపైగా షార్ట్ ఫామ్ వీడియోలు రోజూ వీక్షిస్తున్నారు. ఇండియాలో నెట్ యూజర్లు రోజుకు గంటకుపైగానే షార్ట్–ఫామ్ వీడియోలు చూస్తున్నారని ఒక అంచనా.

# సహజ వనరుల లైఫ్'లైన్'!

## ప్రపంచాన్ని చుడుతున్న చమురు, గ్యాస్ పైప్‌లైన్స్

### అత్యంత పొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ నిర్మిస్తున్న భారత్




'దేశ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. చమురు కంపెనీల దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయి. వివిధ మార్గాల ద్వారా ఇంధన సరఫరాలు నిరంతరాయంగా అందుతున్నాయి. హోర్ముజ్ మార్గం బందైనా భారత్‌కి ఇబ్బంది లేదు. వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్ వస్తుంది' – ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ మార్గం మూసేస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి ఇటీవల చెప్పిన మాటలివి. ఆయన చెప్పింది నిజమే. ఇప్పటికే మనదేశం ప్రపంచంలోనే అతిపొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టు నిర్మిస్తోంది. ఇలాంటి పైప్‌లైన్లే ప్రపంచ దేశాలకు చమురు, సహజ వాయువుల వంటి ఇంధనాలు అందిస్తున్న ప్రాణవాయువులు. ఈ పైప్‌లైన్లు ప్రపంచ దేశాలను చుడుతూ భారీగా విస్తరిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎన్ని కిలోమీటర్ల పొడవుతో గ్యాస్ పైప్‌లైన్ అందుబాటులో ఉందో తెలుసా? 14.2 లక్షల కిలోమీటర్లు. అంటే భూమిని 35సార్లు చుట్టొచ్చన్న మాట. లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్ జీ) పైప్‌లైన్ల సామర్థ్యం 5 బిలియన్ (500 కోట్ల) టన్నులు. అలాగే చమురును సరఫరా చేసే పైప్‌లైన్ల పొడవు 5,04,000 కిలోమీటర్లు. చమురు, సహజ వాయువు.. ప్రపంచాన్ని నడిపిస్తున్న సహజ ఇంధన వనరులు ఇవి. ఆర్థిక వ్యవస్థ రథచక్రాలివి. ఇంధన భద్రత, ఆర్థిక స్థిరత్వం, సమర్థవంతమైన వనరుల పంపిణీకి చమురు, సహజ వాయువు పైప్‌లైన్లు కీలకమైనవి. 'అన్నింటా మనం' అన్నట్టు చమురు, సహజ వాయువు రంగంలో భారత్ సైతం తనదైన ముద్రవేస్తోంది. ప్రపంచంలో అతిపొడవైన లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) పైప్‌లైన్ ప్రాజెక్టుకు మన దేశం శ్రీకారం చుట్టింది.

### టాప్-5లో గెయిల్

గ్యాస్ సరఫరా కోసం చైనాలో 21.9 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 17,800 కిలోమీటర్లు, భారత్‌లో 20.7 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 14,300 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలో ఇతర అన్ని దేశాల్లో అభివృద్ధి దశలో ఉన్న మొత్తం పైప్‌లైన్ కంటే ఈ రెండు దేశాలు నిర్మిస్తున్నవే అధికం కావడం విశేషం. గ్యాస్ పైప్‌లైన్లు అభివృద్ధి చేస్తున్న టాప్–5 మాతృ సంస్థలు ప్రభుత్వ రంగానికి చెందినవి కావడం విశేషం. రష్యాలో గ్యాస్‌ప్రామ్, చైనా–పైప్‌చైనా, భారత్–గెయిల్, నైజీరియా–ఎన్ ఎన్ పీసీ, ఇరాన్ లో చమురు మంత్రిత్వ శాఖ వీటిలో ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న అత్యంత పొడవైన గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులు 2,775 కిలోమీటర్ల ఇరాన్–పాకిస్తాన్ పైప్‌లైన్, అలాగే భారత్‌లో 2,655 కిలోమీటర్ల జగదీష్‌పూర్–హల్దియా–బొకారో–ధమ్రా సహజ వాయువు పైప్‌లైన్. నిర్మాణంలో ఉన్న అతి పొడవైన చమురు పైప్‌లైన్ ప్రాజెక్టుల్లో ఆఫ్రికాలోని చైనా నేషనల్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలోని 1,950 కిలోమీటర్ల నైజర్–బెనిన్ ఆయిల్ పైప్‌లైన్, భారత్‌లో నుమాలిఘర్ రిఫైనరీ లిమిటెడ్‌కు చెందిన 1.635 కిలోమీటర్ల పారాదీప్ నుమాలిఘర్ క్రూడ్ పైప్‌లైన్ (పీఎన్ సీపీఎల్) టాప్–2లో నిలిచాయి.

### అగ్రదేశాల సరసన మనమూ..

అమెరికాకు చెందిన ప్రముఖ ఇంధన రంగ విశ్లేషణ సంస్థ 'గ్లోబల్ ఎనర్జీ మానిటర్' గణాంకాల ప్రకారం అంతర్జాతీయంగా 59,100 కిలోమీటర్ల గ్యాస్ సరఫరా పైప్‌లైన్స్ నిర్మాణంలో ఉన్నాయి. మరో 1,51,300 కిలోమీటర్ల పైప్‌లైన్ ప్రాజెక్టులు ప్రతిపాదన దశలో ఉన్నాయి. వీటన్నింటి అంచనా వ్యయం 533.6 బిలియన్ డాలర్లు. అభివృద్ధి చేస్తున్న పైప్‌లైన్ల పరంగా చైనా, రష్యా, భారత్, ఆస్ట్రేలియా, యూఎస్ ముందున్నాయి. చమురు సరఫరా కోసం 9,100 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణంలో ఉంది. మరో 21,900 కిలోమీటర్ల ప్రాజెక్టులకు ప్రతిపాదనలు ఉన్నాయి. 2023 మే నాటికి 25.3 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్న మొత్తం చమురు సరఫరా పైప్‌లైన్స్లో 49 శాతం ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో విస్తరించాయి. ఈ ప్రాంతాలు 4,400 కిలోమీటర్ల ముడి చమురు సరఫరా పైప్‌లైన్లు నిర్మిస్తున్నాయి. అలాగే 10,800 కిలోమీటర్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయి.

### 2,800 కి.మీ. పొడవు!

ప్రపంచంలో అతిపొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టును భారత్ చేపట్టింది. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలైన బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ సంయుక్తంగా ఐహెచ్‌బీఎల్ పేరుతో సంయుక్త భాగస్వామ్య కంపెనీని ఏర్పాటు చేశాయి. ప్రాజెక్టు కోసం 1.3 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారు. 2,800 కిలోమీటర్ల పొడవైన ఈ పైప్‌లైన్ ప్రాజెక్టులో గుజరాత్‌లోని కాండ్లను ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌తో అనుసంధానిస్తారు. ఏటా 83 లక్షల టన్నుల ఎల్పీజీని రవాణా చేయగల సామర్థ్యం దీని సొంతం. ఇది దేశ మొత్తం ఎల్పీజీ డిమాండ్‌లో 25 శాతం.

# చైనాలో ప్రాణాంతక మైనింగ్

## విచ్చలవిడిగా రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాలు

### గాలి, నీరు, భూమి విషతుల్యం

### లాభాల వేటలో కంపెనీలు.. రోగాల బారిన జనం



అత్యంత అరుదైన ఖనిజాలు(రేర్ ఎర్త్ మినరల్స్)... రెండు అగ్రరాజ్యాలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదానికి దారితీస్తున్న అంశమిది. తమకు తక్కువ ధరకే ఈ ఖనిజాలు సరఫరా చేయాలని చేయాలని అమెరికా డిమాండ్ చేస్తుండగా, డ్రాగన్ దేశం అందుకు ఒప్పుకోవడం లేదు. ఎంతో అరుదైన, విలువైన ఈ ఖనిజాలు చైనా గడ్డపై ఉండడం, అవి తమకు సులువుగా దక్కకపోవడం సహజంగానే అమెరికాకు రుచించడం లేదు. అందుకే చైనాపై ఒత్తిడి పెంచుతూనే ఉంది. రాజకీయంగా, ఆర్థికంగా అమెరికాను చైనా బహిరంగంగా ధిక్కరిస్తోంది అంటే అందుకు కారణం ఈ ఖనిజాలే అనే చెప్పొచ్చు. ఆధునిక యుగంలో స్మార్ట్‌ఫోన్లు, బ్లూటూత్ స్పీకర్లు, కంప్యూటర్లు, టీవీ స్క్రీన్లు, ఎలక్ట్రిక్ వాహనాలతోపాటు సోలార్ ప్యానెళ్లు, ఎంఆర్ఐ మిషన్లు, జెట్ ఇంజన్లు, విదుయ్త్ పరికరాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ వాడకం తప్పనిసరిగా మారింది. ఇదే ఇప్పుడు చైనా పంట పండిస్తోంది. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న ఈ ఖనిజాల్లో సగానికిపైగా చైనా నుంచే వస్తున్నాయి. అరుదైన ఖనిజాల మైనింగ్, శుద్ధి, ఎగుమతుల విషయంలో చైనా మొదటి స్థానంలో నిలుస్తోంది. ఇదంతా నాణేనికి ఒకవైపే. మరోవైపు ఏముందో చూస్తే...

### నీరు, భూమి కలుషితం

చైనాలో ఉత్తరాన ఉన్న ఇన్నర్ మంగోలియా ప్రాంతంలోని బయాన్ ఓబో, దక్షిణాన జియాంగ్జీ ప్రావిన్స్‌లోని గాంగ్‌ఝౌలో రేర్ ఎర్త్ ఖనిజాల గనులున్నాయి. ఆయా ప్రాంతాల్లో దశాబ్దాలుగా తవ్వకాలు సాగుతున్నాయి. భారీ యంత్రాలు, వాహనాల రొదతో అవి నిత్యం దద్దరిల్లుతుంటాయి. పొరలు పొరలుగా భూమిని పెకిలించి వేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలతోపాటు ప్రభుత్వానికి కాసుల వర్షం కురిపిస్తున్న గనులు స్థానికులకు మాత్రం నరకానికి నకలుగా మారిపోయాయి. పచ్చని మైదానాలు మసిబారిపోయాయి. గడ్డి భూములు ప్రమాదకరమైన దుమ్ము ధూళితో నిండిపోయాయి. లోతైన గనుల నుంచి దట్టమైన దుమ్ము మేఘాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. భూమాతకు గాయాలవుతూనే ఉన్నాయి. గాలి, నీరు, భూమి దారుణంగా కలుషితం అవుతున్నాయి.

### చట్టవిరుద్ధంగా తవ్వకాలు

గనుల నుంచి వెలువడే రేడియోయాక్టివ్ బురదను నిల్వ చేయడానికే సమీపంలో కృత్రిమంగా సరస్సులు నిర్మించారు. కాలుష్యం కారణంగా స్థానికులు రోగాల బారినపడుతున్నారు. పెద్దలకు క్యాన్సర్లతోపాటు శిశువులకు పుట్టుకతో లోపాలు పరిపాటిగా మారాయి. ఇదంతా బాహ్య ప్రపంచానికి తెలియకుండా చైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. అపరిచితులను గనుల వైపు అనుమతించడం లేదు. మైనింగ్ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుద్ధి చేస్తున్నామని అధికారులు చెబుతున్నా అందులో వాస్తవం లేదని నిపుణులు అంటున్నారు. గనుల తవ్వకంతో వెలువడే మట్టి, బురదలో ప్రాణాంతకమైన భార లోహాలు, రేడియోయాక్టివ్ అవశేషాలు ఉంటున్నాయి. టన్నుల కొద్దీ అమ్మోనియం సల్ఫేట్, అమ్మోనియం క్లోరైడ్‌తోపాటు ఇతర రసాయనాలు భూ ఉపరితలంపై పేరుకుపోతున్నాయి. చైనాలో వేలాది మైనింగ్ సైట్లు ఉన్నాయి. వీటిలో చట్టవిరుద్ధమైనవే ఎక్కువ. ఒక చోట తవ్వకానికి అనుమతులు తీసుకొని మరికొన్ని చోట్ల అక్రమంగా మైనింగ్ చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గనుల నియంత్రణకు ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టింది. మైనింగ్ లైసెన్స్‌ల సంఖ్య తగ్గించింది. అయినప్పటికీ అక్రమ గనులు సంఖ్య పెరిగిపోతోంది తప్ప తగ్గడం లేదు. కేవలం ఒక టన్ను ఖనిజాలు కావాలంటే ఏకంగా 2,000 టన్నుల మట్టిని తవ్వాల్సి ఉంటుంది.

### గ్రామాలకు గ్రామాలే ఖాళీ

గనుల వల్ల జరగాల్సిన నష్టం చాలావరకు ఇప్పటికే జరిగిపోయింది. మైనింగ్ ప్రాంతాల్లో అడవులు అంతరించిపోయాయి. భూముల్లో గోతులే మిగిలాయి. నదులు, పంట పొలాలు పనికిరాకుండా పోయాయి. భూగర్భ జలాలు సైతం విషతుల్యంగా మారుతున్నాయి. ఒక విధానం అంటూ లేకుండా తవ్వకాలు సాగిస్తుండడంతో కొండ చరియలు విరిగిపడుతున్నాయి. మైనింగ్ కంపెనీలు రైతుల పొలాలను కూడా వదలిపెట్టడం లేదు. వారు ఎంత మొర పెట్టుకున్నా ఫలితం శూన్యం. బడా కంపెనీలపై చట్టపరంగా కోర్టుల్లో పోరాడే శక్తి లేక మిన్నకుండిపోతున్నారు. కొన్నిచోట్ల గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయి. మరోవైపు గనుల తవ్వకం ఆపాల్సిందేనని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నాయి.